


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

తెలంగాణరాష్ట్ర అసెంబ్లి ఎన్నికలు-2023లో గెలుపొందిన అభ్యర్థులు వీరే....



యశస్వినిరెడ్డి(కాంగ్రెస్)- పాలకుర్తి

సీతక్క(కాంగ్రెస్)- ములుగు

కొండా సురేఖ(కాంగ్రెస్)-వరంగల్ తూర్పు

గండ్ర సత్యనారాయణరావు (కాంగ్రెస్)- భూపాలపల్లి

కేఆర్ నాగరాజు (కాంగ్రెస్)- వర్ధన్నపేట

దొంతి మాధవరెడ్డి (కాంగ్రెస్)- నర్సంపేట

మురళినాయక్ (కాంగ్రెస్)- మహబాద్

రామచంద్రనాయక్ (కాంగ్రెస్)- దోర్నకల్

నాయిని రాజేందర్‌రెడ్డి(కాంగ్రెస్)- వ.పశ్చిమ

రేవూరి ప్రకాష్‌రెడ్డి (కాంగ్రెస్)- పరకాల

కడియం శ్రీహరి (బీఆర్ఎస్)- స్టేషన్‌ఘన్‌పూర్

పల్లా రాజేశ్వర్‌రెడ్డి(బీఆర్ఎస్)- జనగామ

ఉమ్మడి వరంగల్ 'హస్త'గతం

- ఎగ్జిట్‌పోల్స్ తారుమారు..
- మంత్రి 'ఎర్రబెల్లి' ఓటమి
- 11 మంది 'సిట్టింగ్‌ల' ఓటమి
- 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్
- 2 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గులాబీ కోటను బద్దలు కొట్టి 12 నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 2 నియోజకవర్గాలకే పరిమితమైంది. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు ప్రాంతాల్లో జరిగిన ఓట్ల లెక్కింపులో ఎట్టకేలకు కాంగ్రెస్ జిల్లాలో పట్టు సాధించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 10 నియోజకవర్గాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 2 నియోజకవర్గాలకే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ ములుగు (ఎస్టీ), భూపాలపల్లి, మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ), వర్ధన్నపేట (ఎస్సీ), పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, నర్సంపేట నియోజకవర్గాల్లో విజయఢంకా మోగించింది. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ) నియోజకవర్గాల్లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించింది. 2018 ఎన్నికల ఫలితాలు పూర్తిగా తారుమారై జిల్లాను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించింది. 'ఆరా' సంస్థ ఎగ్జిట్ పోల్స్‌లో ఉమ్మడి వరంగల్‌లో బిఆర్ఎస్ 4-5 స్థానాలు గెలుచుకుంటుందని పేర్కొంది. 'ఆరా' అంచనాలు తప్పని తేలింది. బిఆర్ఎస్ 2 నియోజకవర్గాలకే పరిమితమైంది. ఏడోసారి ఎమ్మెల్యే అయి యతిరాజారావు రికార్డును సమం చేయాలని భావించిన బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డోర్నకల్ బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌లకు పరాభవం తప్పలేదు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 2 నియోజకవర్గాల్లో, బిఆర్ఎస్‌కు 10 నియోజకవర్గాల్లో విజయం సాధించగా, ఆ ఫలితాలే ఇప్పుడు రివర్స్ అయ్యాయి. తాజా ఫలితాల్లో బిఆర్ఎస్ 2 నియోజకవర్గాల్లో, కాంగ్రెస్ 10 నియోజకవర్గాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ములుగు (ఎస్టీ), భూపాలపల్లి, మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ), పాలకుర్తి, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట నియోజకవర్గాల్లో విజయం సాధించింది. బిఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ), జనగామ నియోజకవర్గాల్లో విజయం సాధించింది.

మంత్రి 'ఎర్రబెల్లి' ఘోర పరాజయం

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 26 ఏళ్ల వయస్సు కలిగిన మామిడాల యశస్వినీరెడ్డి 40 వేల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. వర్ధన్నపేటలో 3 సార్లు, పాలకుర్తి నియోజకవర్గంలో వరుసగా 3 సార్లు మొత్తం వరుసగా 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన 'ఎర్రబెల్లి' ఎట్టకేలకు అతిపిన్న వయస్కురాలైన కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినీరెడ్డి చేతిలో ఓడిపోవడం గమనార్హం.

ములుగు (ఎస్టీ) :

ములుగు (ఎస్టీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్క తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి బడే నాగజ్యోతిపై 33 వేల 700 భారీ మెజార్టీతో విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కకు 1 లక్షా 2 వేల 267 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి 68 వేల 567 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్‌కు 5,388 ఓట్లు వచ్చాయి.

వరంగల్ తూర్పు :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ తన సమీప బిజెపి ప్రత్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ రావుపై 15 వేల 43 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖకు 66 వేల 725 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావుకు 51 వేల 682 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మూడోస్థానానికి పరిమితమయ్యారు. బిఆర్ఎస్‌కు 42 వేల 535 ఓట్లు వచ్చాయి.

మహబూబాబాద్ (ఎస్టీ) :

మహబూబాబాద్ (ఎస్టీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌పై 50 వేల 172 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా మురళీనాయక్ 1 లక్షా 16 వేల 644 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌కు 66 వేల 472 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బిజెపి అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్‌కు 17 వేల 38 ఓట్లు వచ్చాయి.

డోర్నకల్ (ఎస్టీ) :

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డిఎస్

మిగతా2లో...




చరిత్ర సష్టించిన

'యశస్విని'

- పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా
- పంచాయతీల మంత్రి పరాజయం
- కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు

మెయిన్‌లో...



అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం డిసెంబర్ 04, 2023 www.navatelangana.com

ఉమ్మడి వరంగల్ 'హస్త'గతం

రెడ్యానాయక్‌పై 53 వేల 131 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్‌కు 1 లక్షా 15 వేల 587 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌కు 62 వేల 456 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి భూక్యా సంగీతకు 1,815 ఓట్లు మాత్రమే వచ్చాయి.

పరకాల:

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై 8 వేల 313 మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్‌కు 34 వేల 373 ఓట్లు వచ్చాయి.

వరంగల్ పశ్చిమ :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి, తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌పై 12 వేల 926 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి 69వేల618 ఓట్లు రాగా, బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు 56 వేల 692 ఓట్లు సాధించారు. ఇక్కడ బిజెపి అభ్యర్థి రావు పద్మ 29వేల212 ఓట్లు సాధించారు.

వర్ధన్నపేట (ఎస్సీ) :

వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కె.ఆర్. నాగరాజు, తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌పై 19వేల458 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కె.ఆర్ నాగరాజుకు 1లక్షా6వేల696 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు 87 వేల 238 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్‌కు 12వేల275 ఓట్లు వచ్చాయి.

నర్సంపేట :

నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తన సమీప బీఆర్ ఎస్ ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై 23వేల180 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి 1లక్షా3వేల181 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి 80 వేల 1 ఓట్లు వచ్చాయి.

పాలకుర్తి :

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినీరెడ్డి, తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై 50 వేల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినీరెడ్డికి 1 లక్షా 24 వేల 234 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు 75 వేల 884 ఓట్లు వచ్చాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ :

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి, తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి సింగాపురం ఇందిరాపై 8 వేల 779 ఓట్ల మెజార్టీతో గెలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి 1 లక్షా 1 వేయి 696 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరాకు 93 వేల 917 ఓట్లు వచ్చాయి.

జనగామ :

జనగామ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై 22 వేల మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి 1 లక్షా 2 వేల ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి 88

భూపాలపల్లి :

భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై 50 వేల 428 భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 1 లక్షా 18 వేల 713 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 68 వేల 285 ఓట్లు వచ్చాయి.

అన్ని రౌండ్లలో హస్తందే హవా

కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు
కాంగ్రెస్ పార్టీకి 1,25,40014
బిఆర్ఎస్ కు 78,265
47,149 ఓట్ల ఆధిత్యంతో
యశస్విని రెడ్డి విజయం

నవతెలంగాణ-పాలకుర్తి



నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో డిసెంబర్ 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రెండవ రౌండ్ మినహా 20 రౌండ్లలో పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాలు హస్తం పార్టీకి అండగా నిలిచాయి. అన్ని రౌండ్లలో హస్తందే హవా కనిపించింది. పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాల్లో 294 బూత్‌లు ఉన్నాయి. ఇదే జగన్ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. 21 రౌండ్లలో ఓట్లను లెక్కించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆదివారం జనగామ మండలం పెంబర్తి విబిఐటిలో ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా ఉత్కంఠ భరితంగా మారాయి. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కావడంతో మొదటి రౌండ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి 1198 ఓట్ల ఆధిక్యత లభించింది. రెండవ రౌండ్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు 452 స్వల్ప మెజారిటీ లభించింది.

ప్రజల తీర్పును గౌరవిస్తా : యశస్విని రెడ్డి

కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ప్రజల తీర్పును గౌరవించి ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెడతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం ఆదివారం యశస్విని రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో ఆదరించారని తెలిపారు. దొరల పాలనను అంతమొందించి విముక్తి చేయడంలో ప్రజల కృషి మరువలేనిది అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలను కుటుంబ సభ్యులుగా కంటికి రెప్పలా కాపాడుకుంటానని. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో నెలకొని ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెడతానని తెలిపారు. నా విజయం పాలకుర్తి ప్రజల విజయమేనని, నా విజయాన్ని పాలకుర్తి ప్రజలకు అంకితం చేస్తున్నానని తెలిపారు. ఎంతటి వారైనా ప్రజల తీర్పును గౌరవించాలని, ప్రజలు విధించే శిక్షకు శిరసా వహించాలని తెలిపారు. నా విజయానికి సహకరించిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు



తెలిపారు.

పాలకుర్తిలో సంబరాలు

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. బాణాసంచా కాల్చేయ్ సంబరాలు జరుపుకున్నారు.



మంత్రి 'ఎర్రబెల్లి'పై
మామిడాల యశస్వినీరెడ్డి గెలుపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినీరెడ్డి 50 వేల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 26 ఏళ్ల మామిడాల యశస్వినీరెడ్డి బీటెక్ విద్యాభ్యాసం పూర్తి చేసుకొని వివాహం చేసుకున్న అనంతరం అమెరికాకు వెళ్లి స్థిరాస్తి వ్యాపారం చేశారు. ఇటీవల యశస్వినీరెడ్డి అత్తగారు హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి కాంగ్రెస్ పార్టీ తొలుత పార్టీ టికెట్ కేటాయించింది. ఝాన్సీరెడ్డి ప్రవాస భారతీయురాలు కావడంతో భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోగా, ఇందులో జాప్యం జరిగింది. దీంతో రెండు నెలల పాటు ఎన్నికల ప్రచారం చేసిన ఝాన్సీరెడ్డి తుదకు తన కోడలు యశస్వినీరెడ్డిని రంగంలోకి దించింది. అత్తా, కోడళ్లు ఇద్దరూ ప్రచారం నిర్వహించి 40 ఏళ్ల రాజకీయ అనుభవముండి, 6 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించారు. పాలకుర్తి ఎన్నిక ఫలితం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



కాంగ్రెస్ పార్టీ సంబరాలు

నవతెలంగాణ- మంగపేట

ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు గెలుపొందడంతో మండలంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. మండలంలోని బోరునర్సాపురం గ్రామంతో పాటు బిక్షంపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిజెలు పెట్టి, బాణా సంచా కాల్చుతూ, రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.



కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి మొక్కు చెల్లించుకున్న
లేతకారి రాజబాబు-రమ్య దంపతులు

నవతెలంగాణ- మహాదేవపూర్

మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచి ఐదవ సారి అసెంబ్లీ లో అడుగుపెట్టి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన నాయకుడు దుద్దిల్ల శ్రీదర్ బాబు ముఖ్యమంత్రి కావాలని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి దళిత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు -రమ్య దంపతులు ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమములో మహిళ నాయకురాలు కామిడీలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా ఇన్‌చార్జి కాట్రేవుల నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎవరు అధైర్య పడొద్దు

అధికారం ఉన్న లేకున్నా ప్రజల వెంటే ఉంటా... : పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హార్‌రావు



మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్,మహిళ నాయకురాళ్లు,ప్రజలు తన ఓటమితో ఎవరు అధైర్య పడొద్దని, అధికారంలో ఉన్న,లేకున్నా ప్రజలతోనే ఉంటానని, అధికారం శాశ్వతం కాదని పెద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి చెందిన పుట్ట మదుకర్ భరోసా ఇచ్చారు.నియోజకవర్గ ప్రజల తీర్పును గౌరవిస్తున్నానని, నా కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాన్నారు. అధికారం ఉన్న లేకున్నా ఎప్పటి లాగానే నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,నా కోసం అహర్నిశలు కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడొద్దన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముగ్గురు మహిళల విజయభేరి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన శాసన సభ ఎన్నికల ఫలితాలలో ముగ్గురు మహిళా మణులకు చోటు దక్కింది. జిల్లాలోని 12 నియోజకవర్గాలలో జరిగిన ఎన్నికల్లో 9 మంది బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి ములుగు నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే దనసరి సీతక్క, పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి, వరంగల్ తూర్పు అభ్యర్థి కొండా సురేఖలు పోటీ చేశారు. పాలకుర్తిలో అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి, రాజకీయ ఉద్దండుడు ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, పాతికేళ్ల యువతి మామిడాల యశస్వినిరెడ్డి విజయం సాధించి రికార్డు సృష్టించారు. నాలుగు సార్లు ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యేగా పనిచేసిన మంత్రి దయాకర్‌రావుకు ఎన్నికల రణరంగంలో ముచ్చెమటలు పట్టించింది. అలాగే ములుగు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ప్రజాక్షేత్రంలో గొప్పగా సేవలు చేసిన ధనసరి సీతక్క తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి తన సీటును పదిలం చేసుకొని ప్రజాక్షేత్రంలో విజయఢంకా మోగించింది. అంతేకాకుండా వరంగల్ తూర్పులో సైతం అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి కొండా సురేఖ సైతం ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసి అధికార పార్టీకి దీటుగా నిలబడి, కలబడి విజయం సాధించింది. ఏదీ ఏమైనప్పటికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ముగ్గురు కాంగ్రెస్ పార్టీ వీర వనితలు ఆయా నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా నిలిచి విజయకేతనం ఎగురవేయడం జిల్లాకే గర్వకారణం.

ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలోని 106-వరంగల్ (తూర్పు) నియో జకవర్గం తో పాటు జిల్లా పరిధి లోని వర్ధన్నపేట ,నర్సంపేట లకు చెందిన స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల అబ్జర్వర్, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నేడు ఉదయం 6 గంటలకు తెరవడం జరిగిందని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు,8: 30 గంటలకు ఈవీఎం ల లెక్కింపు చేపట్టడం జరిగిందని,ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు పరిశీలకులు గా షణ్ముగ రాజన్ ను నియమించడం జరిగిన నేపధ్యం లో వారి ఆధ్వర్యం లో తొలి రౌండ్ లెక్కింపు నుండి గెలుపొందిన అభ్యర్థికి ధృవ పత్రం అందజేసే వరకు వెన్నంటే ఉండి సమీక్షించడం జరిగిందని, పర్యవేక్షిస్తూ రౌండ్ రౌండ్ కు తగు సల హాలు సూచనలు ఇస్తూ తీసుకోవలసిన జాగ్రత్త లను గురించి పరిశీలకులు వివరించడం జరిగిం దని, కౌంటింగ్ ముగిసిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో కూడా సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని, వినియోగించిన వీవీ ప్యాట్ లను వాటి నుండి ఓటు వేయడం ద్వారా లభిం చిన ఓటు స్లిప్పులను విడదీసి పోలింగ్ కేంద్రాల వారిగా బ్లాక్ కవర్ లలో ఉంచి ఈ వీఎం లను జిల్లా వేర్ హౌస్ గోడౌన్ నెంబర్ 12 లో భద్రపరుచుట కు ఆదేశించడమే కాకుండా వినియోగించిన ఈ వీఎం లను, బ్యాలెట్ యూనిట్లను కౌంటింగ్ కేంద్రా లలో ఉంచి జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరుగుతున్నాయని ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసులు, అధికారులు, సిబ్బంది ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకం గా ధన్యవాదాలు తెలిపారు.

మండలం లో పోలైన ఓట్లు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని 19 (పాత) గ్రామ పంచాయతీలలోని 45 బూతులలో బీ ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పోలైన ఓట్ల వివరాలు కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజుకు పోలైన ఓట్లు 19344, బి ఆర్ ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ కు పోలైన ఓట్లు 11257పర్వతగిరి మండలంలో కె ఆర్ నాగరాజు లీడ్ 8087 ఓట్లతో విజయం సాధించారు.

హస్తం హవా..

వర్ధన్నపేట నియోజకవర్గంలో పర్వతగిరి మండలం బి ఆర్ ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ కంటే కాంగ్రెస్ అభ్యర్థి కె ఆర్ నాగరాజు కు 7507 ఓట్లు భారీ మెజారిటీ అందించింది కాంగ్రెస్ గెలుపు కు దోహదం చేసింది.

వైభవంగా ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. గౌడ సంఘం, గ్రామస్తుల సహకారం, ఎన్నారైల చేయూతతో సుమారు రూ. 40 లక్షల నిధులతో ప్రతిష్ఠాత్మకంగా ఆలయ నిర్మాణం చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయం చుట్టూ చలువ పందిళ్ళు వేసి, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాలను గ్రామానికి చెందిన పూజారి నిర్మల కొమురయ్య, కాటిపల్లి అశ్విని అన్వేష్ దంపతులు అందజేశారు.

ప్రారంభమైన ఉత్సవాలు

రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా ఈనెల 2న అష్టదిగ్బంధన, గ్రామ దేవతలకు పూజా కార్యక్రమం నిర్వహించగా, ఆదివారం విగ్రహాలకు జలాభిషేకం, హోమాలు, సమస్త దేవత ఆరాధన, సర్వతోభద్ర మండల, ఆవాహనం, రేణుక ఎల్లమ్మ దేవత అభిషేకము, నైవేద్యము, మంత్రపుష్పము, సాయంత్రం పోచమ్మకు బోనాలు సమర్పించారు. సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లి దేవత స్థిర యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. 5న బోనాలు తీయుట, శ్రీ కంఠమహేశ్వర స్వామికి సురమాంబ దేవికి కళ్యాణం, వనం ఎల్లమ్మ తల్లికి జమదగ్ని మహామునికి కళ్యాణం, మహా మంగళహారతి, 6 న కల్పవక్ష పూజ, మోకు ముత్తారపూజ, మత్తకొలుపుట, గావుపట్టడం, అనంతరం కళ్యాణం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులకు కోరారు.

51 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ చేతికి నర్సంపేట..



18, 889 ఓట్ల ఆధిక్యతతో 'దొంతి' గెలుపు..

వీచిన ప్రభుత్వ వ్యతిరేక పవనాలతో 'పెద్ది'కి తప్పని ఓటమి

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..

నవతెలంగాణ-నర్సంపేట

51 ఏండ్ల తర్వాత నర్సంపేట నియోజకవర్గాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకొని చరిత్ర సృష్టించింది. 1957లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కనకరత్నమ్మ, 1962లో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా అర్షనపెల్లి వెంకటేశ్వర్‌రావు, 1967 నుంచి 1972 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కాసర్ల సుదర్శన్ రెడ్డి కొనసాగారు. ఈ రెండు దఫాలుగా అప్పటి కాంగ్రెస్ గుర్తు కాడెద్దుల గుర్తుపై గెలిచారు. 1972 నుంచి 1994 వరకు భారత కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీ ఎమ్మెల్యేగా మద్దికాయల ఓంకార్ నిర్విరామంగా కొనసాగి నర్సంపేటను కమ్యూనిస్టుల అడ్డగా పేరుగాంచారు. 1994, 1999లో రెండు దఫాలుగా టీడీపీకి చెందిన రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004 టీఆర్ఎస్ చెందిన కంభంపాటి లక్ష్మారెడ్డి, 2009 ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్ రెడ్డి మరో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇండి పెండెంట్ ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి, 2018లో టీఆర్ఎస్‌కు చెందిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేలు గెలిచారు. తాజాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి గెలిచి 51 యేండ్ల నర్సంపేట చరిత్రను తిరగరాశారు. తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తొలి సారి చేతి గుర్తుపై గెలిచి కొత్త అధ్యాయానికి తెరలేపారు. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిపై 18, 889 ఓట్ల అత్యధిక ఆధిక్యతతో గెలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా బలంగా వీచిన ప్రభుత్వ వ్యతిరేక పవనాలతో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి ఓటమి తప్పలేదు. మొత్తంగా 2,32,179 ఓటర్లు ఉండగా 2., 04011 పోలింగ్ అయ్యాయి. 16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 1,04185 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి 85,001 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు కేవలం 3017 ఓట్లకే పరి మితం కాగా బీఎస్‌పీ అభ్యర్థి గుండాల మదన్ కుమార్ 1517 మాత్రమే సరిపుచ్చుకోవాల్సి వచ్చింది..

వరంగల్ తూర్పులో కొండ సురేఖ ఘన విజయం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు శాసన సభ్యు రాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి కొండ సురేఖ ఘన విజయం సాధించారు. మొ దటి రౌండ్ నుండి 17 రౌండ్ల వరకు బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు పైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ సురేఖ ఆధిక్యం సాధిస్తూ వచ్చింది. 17 రౌండ్ వరకు 15,040 మెజారిటీతో విజయం సాధించింది. రెండవ స్థానంలో బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు, మూడవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ నిలిచాడు. కొండ సురేఖ కు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా ధ్రువీకరణ పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి రంగులు చల్లుకొని సంబరాలు జరు పుకున్నారు.

నా విజయం కార్యకర్తలకు అంకితం

వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎన్నో ఇబ్బందులు ఆట ంకాలు కలిగిన పార్టీ కోసం పని చేసే వర్ధ న్నపేట నుండి నన్ను గెలి పించిన కాంగ్రెస్ కార్యకర్తలకే నా విజయం అంకితమని వర్ధన్నపేట నూతన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి తనకు ప్రత్యేక ఎజెండా ఉందన్నారు. తన విజయానికి కాంగ్రెస్ నాయకులతో పాటు నిరుద్యోగులు యువకులు, ఉద్యోగులు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. యువత పెడదారి పట్టకుండా వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్య మంత్రి ఎవరు అనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయి స్తుందన్నారు.

ఉమ్మడి జిల్లాలో తొమ్మిది మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల ఓటమి

అధికార పార్టీకి దక్కినవి రెండు సీట్లే

కాంగ్రెస్ పార్టీ నుంచి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేగా సీతక్క

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

వరంగల్ ఉమ్మడి జిల్లాలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో 9 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ప్రజల చేతిలో పరాజయం తప్పలేదు. అధికార పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులకు మాత్రమే విజయం వరించింది. అది కూడా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో అభ్యర్థుల మార్పుతో బీఆర్ఎస్ పార్టీకి ఆ రెండు సీట్లలో గెలుపు సాధ్యమైంది. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 11 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలుగా కొనసాగగా ఒక్కరు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క తిరిగి ఎన్నికల్లో పోటీ చేసింది. అయితే ఈ ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన 11 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 9 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓటమి పాలు కాగా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానంలో మార్చిన జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాత్రమే విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థులు వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఆరూరి రమేష్, వరంగల్ పశ్చిమ నుంచి దాస్యం వినయభాస్కర్, తూర్పు నుంచి నన్నపునేని నరేందర్, పరకాల నుంచి చల్ల ధర్మారెడ్డి, భూపాపల్లి నుంచి గండ్ర వెంకటరమణారెడ్డి, నర్సంపేట నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి, పాలకుర్తి నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్.రెడ్యానాయక్‌లు ఓటమిపాలయ్యారు. కాగా ములుగు నుంచి ఒకే ఒక కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క మాత్రమే తిరిగి విజయం సాధించి రికార్డు సృష్టించారు.

అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాలలో కాంగ్రెస్ జయకేతనం

వరంగల్ ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేసారు. వీరిలో వర్ధన్నపేట నుంచి కేఆర్.నాగరాజు, వరంగల్ పశ్చిమ నుంచి నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ తూర్పు నుంచి కొండ సురేఖ, నర్సంపేట నుంచి దొంతి మాధవరెడ్డి, పరకాల నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి, భూపాపల్లి నుంచి గండ్ర సత్యనారాయణరావు, పాలకుర్తి నుంచి మామిడాల యశస్వినిరెడ్డి, మహబూబాబాద్ నుంచి మురళీనాయక్, డోర్నకల్ నుంచి డాక్టర్ రాంచంద్రునాయక్‌లు కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉండగా గతంలో అధికారి పార్టీకి చెందిన జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో అదే పార్టీకి చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై విజయం సాధించగా, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తాటికొండ రాజయ్య స్థానంలో కడియం శ్రీహరి పోటీలో నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరపై గెలుపొందారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా దనసరి సీతక్క తిరిగి గెలిచి తన సీటును పదిలపర్చుకుంది.

ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో అసువులు బాసిన తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు ఆదివారం గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో ఘనంగా జరిగాయి. హసన్‌పర్తి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకలకు మండల అధ్యక్షుడు పొన్నోజు రాజుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అగ్నికి ఆహుతై ప్రతి గుండెను రగిలించిన ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంత్‌చారి అని, ప్రత్యేక రాష్ట్ర సాధనకై తన దేహాన్ని తృణప్రాయంగా అర్పించిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. శ్రీకాంతాచారి లాంటి ఉద్యమకారులను తెలంగాణ ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని అన్నారు. అనంతరం జోహార్ శ్రీకాంతాచారి అంటూ హసన్ పర్తి విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు చెంగల్లి నరేష్‌చారి, చెంగల్లి సురేష్, ప్రధానకార్యదర్శి వెలిశోజు వెంకటేశ్వర్లు, కొరోజు రాజేందర్‌లతో పాటు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత శ్రీకాంతాచారికి వీర జోహార్లు

చక్రవర్తి హాస్పిటల్ ఎండీ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న తరుణంలో ఉద్యమ నేత శ్రీకాంతచారి వీర మరణం ఎంతో గొప్పదని చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని చక్రవర్తి హాస్పిటల్‌లో శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు చురకైన పాత్ర పోషించారని అలాంటి తరుణంలో ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థుల చైతన్యంతో ఎన్నో ఆంక్షలు అధిగమించి పోరాటాన్ని ఉధృతం చేసిన నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల్ని వారి త్యాగాలను మరిచి పోవద్దని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఏవీ మోహన్ రెడ్డి, డాక్టర్ తిరుపతి, సిబ్బంది అక్షయ్, నాగరాజు, హరికృష్ణ, రాగూర్, దేశ్ తదితరులు పాల్గొన్నారు.

తనను గెలిపించిన పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటామని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 3వ తేదీన వెలువడిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించిన సందర్భంగా బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈసంబురాలకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలను ఉద్దేశించి నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఈరోజుతో తెలంగాణలో కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ప్రజా వ్యతిరేక బీఆర్ ఎస్‌కు గట్టి బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు కానుకగా అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను వందరోజుల్లోనే అమల్లోకి తీసుకొస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గం లో నన్ను గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా రాత్రింబవళ్లు కష్టపడ్డారని, వారందరినీ పార్టీ కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు.

గొల్ల కురుమలను మోసం చేసిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం అయిపోయిన వెంటనే మిగిలి ఉన్న గొర్ల పంపిణీని నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2017లో 7,31,368 వేల మందిని లబ్ధిదారులను ఎంపిక చేసి. రెండు సంవత్సరాలలో పంపిణీ చేస్తామని చెప్పి మిగిలిన 3,72,020 గొర్ల పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటికీ రాష్ట్రం వ్యాప్తంగా 1 లక్ష 16 వేల మంది డీడీలు కట్టారు హనుమకొండ జిల్లాలో 73018 మంది లబ్ధిదారులు ఉండగా1,117 మంది డీడీలు కట్టి 18నెలలు అవుతున్న గొర్ల పంపిణీ చేయకుండా మోసం చేసింది బి ఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అధికారంలో వచ్చే కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం గొల్ల కురుమలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ప్రజా ఆశీర్వాదమే కాంగ్రెస్ గెలుపు.. నా విజయం ప్రతి ఒక్కరి కృషి..



పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

ప్రజా ఆశీర్వాదమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సునామీ సృష్టించిందని, నా విజయానికి ప్రతి కార్యకర్త, ప్రజల కృషి ఉందని గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల అధికారులు ప్రకటించిన ఫలితాలలో సమీప ప్రత్యర్థులైన టిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మా రెడ్డి పై 9వేల ఆధిక్యంతో గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం ప్రజల తీర్పే వారి కళ నిజమైందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ ప్రజలు మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో నష్టపోయారని ఆ కష్ట నష్టాలను తీర్చేందుకే మీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు మీ ముందుకు వస్తున్నానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరుగ్యారెంటీ కార్డులను తప్పకుండా మీ ముందు ఉంచి అభివృద్ధి చేస్తానన్నారు. గతంలో నర్సంపేట ఎలా అయితే అభివృద్ధి చెందిందో అంతకంటే రెట్టింపు స్థాయిలో పరకాల రూపురేఖలు మారుస్తూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానన్నారు. అతి తక్కువ సమయంలో ఎన్నికల ప్రచారంలో పర్యటించినా కొన్ని ప్రాంతాలను సమయం లేక నా కార్యకర్తలే ప్రజల అండదండలతో ప్రచారం చేసి నా విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నాయకుల సమీకరణాలు తార్ మార్..

ప్రజలు అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ వైపే నిశ్శబ్ద పోలింగ్‌లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకొని ఊహించని స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం అందించడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సమీకరణాలు తారుమారై దిక్కు తోచని స్థితిలో వెనుదిరిగిన పరిస్థితులు నెలకొన్నాయి. టిఆర్ఎస్ నాయకులు అహంకారమే ధర్మారెడ్డి ఓటమి. నియోజకవర్గం లో చల్లా ధర్మారెడ్డి నియంత పోకడలకు, అహంకార పోకడలకు తన వర్గ అనుచరులకే అభివృద్ధి ఫలాలను అందించడమే ఓటమికి ప్రధాన కారణం. నిరుపేద ప్రజలను, జర్నలిస్టులను వివిధ కుల వర్గాల ప్రజలను సైతం చిన్నచూపు చూడటమే కాకుండా వారిని ఇష్టమొచ్చినట్టుగా ఒంటెద్దు పోకడలతో దూషించడం నాకెవరు ఎదురు రావద్దంటూ నేనే చెప్పింది వినాలి అంటూ ఆదేశమే ఓటమికి కారణం. ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి పదేళ్ల కాలనీలో ఏ నిరుపేద ప్రజలు అభివృద్ధి నోచుకోలేదని, దళిత కాలనీలు మరి అధ్వాన స్థితిలో ఉన్నాయని తన పేరులో ధర్మమే తప్ప తను చేసే పనులన్నీ అధర్మమే అంటూ ప్రజలు ఛీకొడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పజెప్పారు.

పార్టీ నాయకుల సంబరాలు, ర్యాలీ..

పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక నిరుపేదల అభివృద్ధికి చల్లా ధర్మ రెడ్డి కృషి ఆదరణ లేకపోవడం కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో గెలిచిందని, రేవూరి ప్రకాశ్‌రెడ్డి లోకల్ కాకపోయినా టిఆర్ఎస్ పై ఎలా అయినా కాంగ్రెస్ పార్టీ గెలవాలి అభ్యర్థి ఎవరైనా సరే అనే ప్రజా తీర్పే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలవడంతో పట్టణంలో నాయకుల సంబరాలు, కేరింతలు జోరందుకున్నాయి. ఈసందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు టపాసులను పేలుస్తూ సంతోషంగా ఊరేగిస్తూ రాలీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలకు నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.

గ్రామాల్లో సంబరాలు..

కాంగ్రెస్ పార్టీ గెలవడంతో నియోజకవర్గంలోని పట్టణ, మండల కేంద్రంలోని ప్రతిగ్రామంలో కార్యకర్తలు సంబరాల్లో బాణాసంచాలు పేలుస్తూ జై జై కాంగ్రెస్ అంటూ స్వీట్లు పంపిణీ చేశారు.

సీపీఐ బలపరచిన అభ్యర్థుల గెలుపుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-హన్మకొండ



రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం ఎదుట రాష్ట్రంలో కాంగ్రెస్, సీపీఐ కూటమి ఘన విజయం పట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించినందున ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్రంలో పేదవారికి ఇళ్ల స్థలాలు ఇండ్లు, ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని, వరంగల్ మహానగరంలో అండర్ డ్రైనేజీ రోడ్లు, విద్యా వైద్యం సౌకర్యాలు మెరుగుపరచుటకు నూతన ఎన్నికైన శాసనసభ్యులు, ప్రభుత్వం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, నేదునూరి రాజమౌళి, మునిగాల భిక్షపతి, మాలోతు శంకర్, గుంటి రాజేందర్, అంబి సాంబయ్య, రీల్ పూర్ణచమదర్, ఎండి.ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటాం.. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు..

కోలార్ ఎమ్మెల్యే నంజే గౌడ

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును అఖండ మెజారిటీతో గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీఎస్ ఆర్ పని చేస్తారని మహారాష్ట్ర కోలార్ నియో జకవర్గ ఎమ్మెల్యే నంజే గౌడ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు కుంకుమ చల్లుకుంటూ డాన్సులు చేశారు. ఈ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నంజే గౌడ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జిగా పనిచేశానని, ఎన్నికల ప్రచారంలో పల్లె పల్లెలో జీఎస్ ఆర్ కు బ్రహ్మరథం పట్టిందన్నారు. ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు జీఎస్సార్ అన్నారు. ప్రభుత్వము మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారం చేపట్టగానే కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కర్ణాటక రాష్ట్రం తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం చేపట్టిందని, రాబోయే రోజుల్లో ఢిల్లీలో కూడా అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్ ఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి, ఆరెపల్లి ఉప సర్పంచ్ దుర్గాల రాజు, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్, సీనియర్ నాయకులు ఎన్.సంపత్‌రావు, వెంకట్రావు, మండల నాయకులు చింతల రవిపాల్, బాసాని శాంత రవి, మారపల్లి రవీందర్, కట్టయ్య, రాజేందర్, రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, రఫీ, సాధిక్, లక్ష్మీనారాయణ చంద్రమౌళి పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయకపోతే గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రజల అభిప్రాయం ప్రకారం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో నియంత, నియంతృత్వ పోకడలతో పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం తెలంగాణ ప్రజలు తెలిపారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుదల కోసం కృషి చేయాలన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం జరిగిందని, ఇప్పుడు అధికారంలోకి రానున్న కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలని తెలంగాణాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపుదలకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈదిశగా పనిచేయని ఏరాజకీయ పార్టీకైనా గుణపాఠం తప్పదని మండలంలోని పలువురు ప్రజలు మధ్య చర్చ జరుగుతుంది. ప్రజల ఆకాంక్షల మేరకు ఏప్రభుత్వం పని చేయకున్నా రాబోవు ఎలక్షన్లలో గుణపాఠం తప్పదని అందుకు ఈఎన్నికలే నిదర్శనమని ప్రజలు అంటున్నారు. తెలంగాణ ఇచ్చిన సోనిమ్మకు ఇది ఒక కానుక అని మండల ప్రజల మధ్య చర్చ జరుగుతుంది. ఏ ప్రాంతం అభివృద్ధి జరగాలన్నా విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, ఉపాధి అవకాశాల పెంపు ఈదిశగా రాబోయే కాంగ్రెస్ పాలన తెలంగాణలో కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్న పరిస్థితి ఉంది.

నవతెలంగాణ
జనగామ
సోమవారం | డిసెంబర్ 4, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పై బీఆర్ఎస్ 7,779 ఓట్లతో గెలుపు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

శాసన సభ ఎన్నికల్లో స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గంలో గతనెల 30న జరిగిన ఎన్నికలకు గానూ, ఆదివారం జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు 21రౌండ్లు ముగిసేసరికి,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరికి ఓట్లు 1,01239, పోస్టల్ బ్యాలెట్ 457తో కలిపి 101696 పోలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు 93209, పోస్టల్ బ్యాలెట్ 708కలిపి 93,917, కడియం శ్రీహరి 7779 ఓట్లతో విజయం సాధించారు.





అభిమానం చాటుకున్న టీ స్టాల్ యజమాని అంకుష్

నవతెలంగాణ-తొర్రూరు

టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి కాంగ్రెస్ పై ఉన్న అభిమానాన్ని చాటి ఆదివారం తన టీ స్టాల్‌కు వచ్చిన వారందరికీ ఉచితంగా టీ పోసి అభిమానాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో నిర్వహిస్తున్న ఎస్ఎస్ ఇరానీ చాయ్ హెూటల్ యజమాని కాంగ్రెస్ అభిమాని కావడమే కారణం. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్న విషయం తెలుసుకొని సంతోషంతో తన చాయ్ హెూటల్‌కి వచ్చిన వారందరికీ ఉచితంగా ఛాయా పోసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రతిరోజు 600 ఛాయ్‌లు అమ్మితే తనకు వెయ్యి రూపాయలు లాభం వస్తుందని అయితే ఆదివారం 400 మందికి పైగా ఉచితంగా చాయ్ పోసానని తెలిపారు.

బీఆర్ఎస్ అహంకారానికి చరమగీతం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్ అహంకారానికి చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. ప్రజలంతా కలిసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని నియోజక వర్గ కేంద్రంలో టపాసులు కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీని ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి శ్రమించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మేకల మల్లేశం, జంపాల శ్రీకాంత్, సంపత్ రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్, మహమ్మద్ రహమతుల్లా, కలకోల రఘు, గట్టు పద్మ, శ్రవణ్, పొన్న మధు, పొన్న శేఖర్, కుంభం ఉపేందర్, రాజు, రేండ్ల.సమ్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

యశస్విని రెడ్డి గెలుపుతో మండలంలో సంబరాలు

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గ యువ నేత యశస్విని ఝాన్సీ రెడ్డి 46వేలపై చిలుకు ఓట్ల మెజార్టీతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అఖండ విజయం సాధించి పాలకుర్తి నియోజకవర్గం చరిత్ర తిరగరాశారు. ఆమె గెలుపుతో మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హరిజన గిరిజన తండాల్లో ప్రజలు బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన మంత్రి ఎర్రబెల్లి పై 26 సంవత్సరాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాలకుర్తి నియోజక వర్గం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి చరిత్రను తిరగరాశారు. లోకల్ నాయకుల నిరంకుశ పాలనకు ప్రజలు విసిగి చెందిన ప్రజలను పీడిస్తున్న ఈ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని సంకల్పంతోనే పాలకుర్తి ప్రజలు సరైన తీర్పునిచ్చారని విమర్శలు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు..

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి విజయోత్సవ చిహ్నాలతో విజయ సంకేతాలు చూపారు. బాయ్ బాయ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు. రేపు తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలను అభివృద్ధి చేయడంలో ముందుంటుందన్నారు.



కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగరవేసింది. ఆదివారం తెలిపిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోతు రామచంద్ర నాయక్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. రామచంద్రనాయక్ గెలుపు పట్ల డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుంగా జాతీయ రహదారిపై బాణాసంచాలు కాలుస్తూ విజయ ఉత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలు మొదటిగా మండలంలోని అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన యువకులు భారీ ఎత్తున తరలివచ్చి సంబరాలు ఆరంభించారు. జయహెూ కాంగ్రెస్ అంటూ జండా చేత పట్టుకొని జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎటీసీ జినక వీరయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు జినక బాబు, ఉపేందర్, పి అప్పన్న, షరీఫ్, మదర్, పెద్ద ఉప్పి, సీతయ్య, మదర్, గంగన్న, బాలకృష్ణ, రామ్మూర్తి, ఎల్లయ్య, మల్లయ్య, వీరన్నతదితరులు ఉన్నారు.



తొర్రూరు : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అనుమాండ్ల యశస్వినిరెడ్డి భారీ విజయం సొంతం చేసుకోవడంతో తొర్రూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు, బస్టాండ్ సెంటర్, గాంధీ సెంటర్, అంబేద్కర్ సెంటర్లో పార్టీ శ్రేణులు ఆదివారం మతాబులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తరేపిన పాలకుర్తి నియోజకవర్గంలో యువనేత తొలిసారి ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి నిలుచున్న అనుమాండ్ల ఎస్‌ఎస్వి రెడ్డి భారీ విజయం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం ముందు మహిళలు కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో చేరి నృత్యాలు చేస్తూ బాంబులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు కార్యకర్తలు నాయకులు ఎవరు కనిపించకపోవడంతో వెలవెల పోయింది. టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పోటీ చేసి ఘోర ఓటమిని చవిచూశారు. అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఎవరి ఊహలకు అందనంత మెజారిటీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అనుమాండ్ల యశస్వినిరెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ విజయం పాలకుర్తి ప్రజల విజయమని, తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా

- పంచాయతీల మంత్రి పరాజయం
- కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి విజయం సాధించి చరిత్రను సృష్టించారు.పూర్వపు చెన్నూరుతో పాటు పాలకుర్తి నియోజక వర్గాల ఏర్పాటుతో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు గత కొంతకాలంగా నిరాశలకు గురయ్యారు. 2023 నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను మొట్టమొదటిసారిగా ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే ఆదర్శంగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి టిక్కెట్టు ఆశించడంతో పౌరసత్వం రాకపోవడంతో ఝాన్సీ రెడ్డి తన కోడలు యశస్విని రెడ్డిని రాజకీయ రంగ ప్రవేశం చేయించారు. అక్టోబర్ 27న వెలువడిన కాంగ్రెస్ రెండో జాబితాలో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా యశస్విని రెడ్డి పేరును ప్రకటించడంతో అక్టోబర్ 30న యశస్విని రెడ్డి పాలకుర్తికి రంగ ప్రవేశం చేసి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేవలం 30 రోజుల్లోనే పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో సుడిగాలి పర్యటన చేసి ఓటర్ల మనసును దోచుకున్న యశస్విని రెడ్డి డిసెంబర్ 3న విలువడిన ఎన్నికల ఫలితాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం రాకుండా అడ్డుకోవడంతో పాటు ఎస్‌ఎస్విని రెడ్డి నామినేషన్ తిరస్కరణకు అనేక కుట్రలు చేశారు. నవంబర్ 28న ఎన్నికల ప్రచారం ముగియడంతో ఎస్‌ఎస్విని రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గం వదిలిపెట్టి వెళ్లాలని నోటీసులు జారీ చేయడంతో పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజల్లో రాజకీయాల కతీతంగా మరింత పట్టుదల పెరిగింది. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో గ్రామాల్లో దయాకర్ రావు పర్యటిస్తుండగా అనేక అడ్డంకులతోపాటు పరాభావం కలిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన పంచాయతీల మంత్రి పరాజయం అయ్యాడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖతో పాటు గ్రామస్థాయితోపాటు మండల స్థాయిలో గ్రూపులను ఏర్పాటు చేసి పంచాయతీలను సృష్టించిన ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలు గుణపాఠం చెప్పారని విశ్లేషకులు అభిప్రాయపడుచున్నారు. పాలకుర్తి ప్రజలు దొర అహంకార పాలనకు చరమగీతం పాడారు. పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి అండగా నిలిచి విజయ బావుటా ఎగిరేసేందుకు వెన్నంటే ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య వర్గ పోరు ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమికి కారణమైందని, కర్ణుడి చావుకు సవ లక్ష కారణాలు అన్న చందంగా ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలు చరమగీతం పాడారు. 21 రౌండ్లలో సుమారు 50 వేల పై చిలుకుతో యశస్విని రెడ్డి విజయం సాధించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి చరిత్రను తిరగరాశారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలతోపాటు ఉద్యోగస్తులు సైతం యశస్విని రెడ్డికి అండగా నిలిచారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య టఫ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎప్పెడెప్పుడా అని వేచి చూసిన శాసన సభ ఎన్నికల పర్వం ముగిసింది. 290 బూతులకు గానూ 14టేబుల్లతో ఎన్నికల అధికారులు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల లెక్కింపు ప్రారంభం మొదట్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మొదటి రౌండ్లో 956 ఆధిక్యతను పొంది, తిరిగి 9వ రౌండ్ వరకు కడియం ఆధిక్యతను పొంది, ఒక్క 10వ రౌండ్ మాత్రమే 4ఓట్లతో కాంగ్రెస్ ముందుకొచ్చింది. అటు తర్వాత కడియం ఆధిక్యత నాల్గు అంకెల సంఖ్యతో ముందుకు సాగింది. 13వ రౌండ్ వచ్చేసరికి 538, 14వ రౌండ్ 775, 16వ రౌండ్ 150, 17వ రౌండ్ 377, 18వ రౌండ్ 240, 19వ రౌండ్ 89, 20వ రౌండ్ 535, లతో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ ఎక్కువగా పోలైంది. 21వ రౌండ్ ముగిసేసరికి 101239 కడియం శ్రీహరికి, 93209 కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు ఓట్లు పోలయ్యాయి. చేతి గుర్తుకు 708, కారు గుర్తుకు 457 ఓట్లు పోల య్యాయి. మొత్తంగా బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతో నియోజక వర్గంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు మిన్నంటాయి.జెడ్పీ చైర్మన్ ఊర్లో కాంగ్రెస్ లీడ్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి స్వంత ఊర్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం గమనార్హం.

మాజీ మంత్రి దయాకర్ రావు పరాజయం

పాలకుర్తి : 1982లో రాజకీయాల్లోకి వచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్టీ రామారావు స్థాపించిన టీడీపీలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. 1983లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమిని చవిచూశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మూడు పర్యాయాలు పాలకుర్తి నియోజకవర్గంలో మూడు పర్యాయాలతో పాటు వరంగల్ పార్లమెంటు సభ్యునిగా విజయం సాధించారు. 2016లో టీడీపీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నిజంగా రాఘవరెడ్డి పై 53 వేల మెజారిటీతో విజయం సాధించి మంత్రిగా ప్రాతినిధ్య వహించి పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. 1983లో వర్ధన్నపేటలో ఓటమి చెవి చూసిన దయాకర్ రావు 2023లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూశారు. దయాకర్ రావు 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని కేవలం 26 ఏళ్ల యువనేత యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాజ్యాన్ని చూశారు.

c m y k

బీజేపీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు

- ప్రధాని ప్రచారం చేసినా దక్కని డిపాజిట్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి నుంచి పోటీ చేసిన జాటోత్ హుస్సేన్ నాయక్ డిపాజిట్ గల్లంతయింది. మహబూబాబాద్ నియోజకవర్గ గూడూరు మండలం మచ్చర్లకు చెందిన జాటోత్ హుస్సేన్ నాయక్ ఇప్పటికి మూడుసార్లు ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో మానుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా 2019లో మానుకోట పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుతం 2023లో మానుకోట అసెంబ్లీ నుంచి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బిజెపి అభ్యర్థి జాటోతుకు సేనాయకుడు 170 38 ఓట్లు వచ్చాయి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థికి మొత్తం పోలైన ఓట్లలో ఒకటి బై ఆరు శాతం ఓట్లు వస్తేనే డిపాజిట్ దక్కుతుంది అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,08,598 ఓట్లు పోల్ కాగా హుస్సేన్ నాయక్ కేవలం 17038 ఓట్లు మాత్రమే వచ్చాయి. డిపాజిట్ రావాలంటే కనీసం 35వేల ఓట్లు రావాల్సి ఉండగా కేవలం 17 వేల ఓట్లు మాత్రమే రావడంతో డిపాజిట్ గల్లంతయింది. అయితే హుస్సేన్ నాయక్ గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ మానుకోటలో బహిరంగ సభ నిర్వహించారు. నవంబర్ 27వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు హెలికాప్టర్లో మానుకోటకు వచ్చి ప్రచారం నిర్వహించారు. అయినా బిజెపికి డిపాజిట్ దక్కేంత ఓట్లు కూడా రాకపోవడం గమనార్హం.



మానుకోటపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ప్రజలు ఆత్మాభిమానానికి ఓటేసి అహంకారాన్ని ఓడించారు. కనీ, విని ఎరుగని రీతిలో అప్రతిహతంగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ గెలుపొందారు. మానుకోట చరిత్రలో కానీ విని ఎరుగని రీతిలో డాక్టర్ భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ పై 50వేల 172 ఓట్ల మెజార్టీతో గెలిపారు. గెలుపొందారు కేవలం ఒక నెల రోజుల ముందే టికెట్ తీసుకుని మానుకోటలో అడుగుపెట్టిన మురళి నాయక్ అప్రతిహతంగా ప్రచారంలో దూసుకుపోయి గెలుపు బహుట ఎగరవేశారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి జంగారెడ్డి జనార్ధన్ రెడ్డి 40 వేల ఓట్ల మెజార్టీ సాధించగా ప్రస్తుతం 2023లో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధికంగా 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించారు. మహబూబాబాద్‌లో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కౌంటింగ్‌లో నువ్వా-నేనా అన్నట్లుగా ప్రారంభమైన లెక్కలు చివరికి భారీ మెజార్టీని కాంగ్రెస్ అభ్యర్థికి కట్టబెట్టాయి ఉదయం 6 గంటలకే అభ్యర్థులు ఏజెంట్లు పాత్రికేయులు అధికారులు లెక్కింపు కేంద్రానికి చేరుకున్నారు. సాయంత్రం 6:00 వరకు లెక్కింపు కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు ప్రాంతంలో గెలుపొందురువీకరణ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అలివేలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య మురళి నాయక్ అందజేశారు. భూక్య మురళి నాయక్ తన సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్‌తో పాటు డిసిసి జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్చందర్‌తో కలిసి గెలుపు ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నారు. ఎన్నికల ఫలితాలు ఇరవై ఒక్క రౌండ్లో లెక్కించారు. మొదటి రౌండ్ నుంచి 21 కి గ్రౌండ్ వరకు ప్రతి రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థికి మెజారిటీ వచ్చింది.పదవ రౌండ్లో 10000 మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో బానోత్ శంకర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కౌంటింగ్ కేంద్రాన్ని వదిలేసి వెళ్లిపోయారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో మొత్తం 253342 మంది ఓటర్లు ఉండగా అందులో రెండు లక్షల పదివేల 362 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మొత్తం 82.34% ఓటింగ్ నమోదయింది. ఇందులో 34 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొత్తంగా 50 వేల 1072 కోట్ల మెజారిటీ వచ్చింది కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ 1,16,644ఓట్లు రాగా టిఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ 66,472 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్ 2016 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ 17,038 ఓట్లు పోలయ్యాయి. నోటాకు ఒక వెయ్యి 932 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్లో వేసిన 34 ఓట్లు చెల్లకుండా పోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మానుకోటలో ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.

కోరం గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-గార్ల

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి కోరం కనకయ్య భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని పిఎసిఎస్ చైర్మన్ వద్లమూడి దుర్గా ప్రసాద్, జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి,మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్‌లు అన్నారు. ఆదివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని హర్షిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఆ పార్టీ శ్రేణులు బాణా సంచాలు పేల్చి, రంగులు పూసుకుని ఆనందోత్సవాలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో విఫలం అయ్యారని తెలంగాణ ప్రజలు ప్రజా సౌమ్యాన్ని పునరుద్ధరించడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, కోరం కనకయ్యకు పట్టం కట్టబెట్టారని ప్రజలు, ఓటర్ల నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. అటూ రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్రంలో గెలుపొందిన ఎమ్మెల్యేలు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిటిసి బట్టు నాగరాజు, జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, జి.శ్రీను, టి.కృష్ణ గౌడ్, బి.నాగేశ్వరరావు, బి.హతిరాం, నాగరాజు, యాకుబ్ పాషా,రవి, బి.రాంసింగ్,ఉద్యమకారులు శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, సాగర్,సాంబశివరావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారీ వర్ధంతి రోజును బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో తెలంగాణ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరుతుందని ఉద్యమకారులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జె.విశ్వ బి.నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్ గౌడ్, సాగర్ తదితరులు ఉన్నారు.

మానుకోట జిల్లాలో కాంగ్రెస్ స్వీప్

- రెండు పూర్తి మూడు పార్ట్ నియోజకవర్గాల్లో
- కాంగ్రెస్ గెలుపు బీఆర్ఎస్ నేతల గ్రామాలలో కాంగ్రెస్ మెజారిటీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో పూర్తిగా ఉన్న రెండు నియోజకవర్గాలు పార్ట్‌గా ఉన్న మూడు నియోజకవర్గాలలో అప్రతిహతంగా కాంగ్రెస్ గెలుపొందింది. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలు పూర్తిగా మహబూబాబాద్ జిల్లాలో విస్తరించి ఉండగా ఆ రెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ 50 వేల పైచిలుక మెజారిటీతో గెలుపొందింది. అలాగే ములుగు నియోజకవర్గం కొత్తగూడెం, గంగారం మండలాలు మహబూబాబాద్ జిల్లాలో విస్తరించి ఉండగా ములుగు జిల్లాలో కాంగ్రెస్ గెలుపొందింది. ఇల్లందు నియోజకవర్గానికి చెందిన గార్ల బయ్యారం మండలాలు మానుకోటలో విస్తరించి ఉండగా ఆ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ గెలుపొందింది. పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన తొర్రూరు పెద్దవంగర, మహబూబాబాద్ జిల్లాలో విస్తరించి ఉండగా అక్కడ కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు.

టిఆర్ఎస్ నేతల గ్రామాలలో కాంగ్రెస్ మెజారిటీ

అలాగే మహబూబాబాద్ జిల్లాకు చెందిన హేమాహేమీలకు చెందిన గ్రామాలు వార్డులలో కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చింది. ప్రధానంగా మంత్రి సత్యవతి రాథోడ్ స్వగ్రామం అయిన కొరివి మండలం పెద్ద తండాలో కాంగ్రెస్ పార్టీకి 355 ఓట్ల మెజారిటీ వచ్చింది. అలాగే ఎంపీ మాలోతు కవిత నివాసం ఉంటూ ఓటు వేసిన మానుకోటలోని కంకరబోడు పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ 184 ఓట్ల మెజార్టీ రాగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ నివాసం ఉంటూ ఓటు వేసిన కంకర బోర్డ్ పాఠశాల పరిధిలోని 236పోలింగ్ బూతులో కాంగ్రెస్‌కు 209 ఓట్ల మెజారిటీ వచ్చింది. తక్కెళ్ళపల్లి రవీందర్రావు నివాసం అంటూ ఓటు వేసిన కంకర బోర్డ్‌లోని 234 పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్‌కు 246 ఓట్ల మెజార్టీ వచ్చింది. అలాగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు చెందిన ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆరు పోలింగ్ బూతులు ఉండగా అన్ని పోలింగ్ బూత్‌ల్లో కాంగ్రెస్ మెజారిటీ కొనసాగింది. అలాగే జెడ్పీ చైర్మన్ ఆంగోతి బిందు, జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి గ్రామాలలో కూడా కాంగ్రెస్ మెజారిటీ వచ్చింది. టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి స్వగ్రామం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో కూడా కాంగ్రెస్ మెజారిటీ వచ్చింది. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఓటు వేసిన పోలింగ్ బూత్‌లో కూడా కాంగ్రెస్ మెజారిటీ వచ్చింది. టిఆర్ఎస్‌కు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీ గ్రామాలలో కూడా కాంగ్రెస్ మెజార్టీ వచ్చింది. ఈ పరిణామం బిఆర్ఎస్ నేతలకు గుబులు పుట్టిస్తుంది. మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ బూతులు ఉండగా ఏ ఒక్క బూతులో కూడా బిఆర్ఎస్‌కు మెజార్టీ రాలేదు. మొత్తం మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి ఓట్లను ఇరవై ఒక్క రౌండ్లో లెక్కించగా ప్రతి రౌండ్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ మెజారిటీ వచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పట్ల హర్ష వ్యక్తం : వైస్ ఎంపీపీ వెంకటేష్

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ భారీ మెజార్టీతో గెలవడం పట్ల వ్యక్తం ప్రకటిస్తున్నట్లు వైసిపి జిల్లా వెంకటేష్ జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి గుగులోతు బాలాజీ నాయక్, నాయిని సత్యపాల్ రెడ్డి ఆసం రంజిత్ రెడ్డి తెలిపారు. పార్టీ కార్యకర్తలు నిరంతరం వ్యక్తి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ తీసుకుంటాడని అన్నారు. వీరితోపాటు బిక్షం నాయక్ తదితరులు ఉన్నారు.

హస్తం పార్టీ హవా

- గూడూరు మండలంలో కాంగ్రెస్ 7062 ఓట్ల ఆధిక్యం

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ శాసనసభ ఎన్నికల్లో గూడూరు మండలంలోని 39 గ్రామపంచాయతీలో 51 పోలింగ్ బూతుల్లో 39,487 ఓట్లు పోల్ కాగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన కౌంటింగ్‌లో గూడూరు మండలానికి సంబంధించిన 51 బూతులో లెక్కింపు 5 రౌండ్లలో పూర్తి అయింది. 1,2,3,7,8 రౌండ్లలో వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీకి19582, బీఆర్ఎస్ పార్టీకి 12520 బిజెపి పార్టీకి 4953, స్వతంత్ర అభ్యర్థి రమేష్ కు 1178 ఓట్లు పోలయ్యాయి. మిగతా ఓట్లు ఇతర పార్టీలకు పోలయ్యాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆదిపత్యం రాగా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 7062 ఓట్లు ఆధిక్యం చూపింది. కాంగ్రెస్‌లో రెండు వర్గాలుగా చేరిపోయినఓటర్ల ప్రభావం చూపకపోవడం గమనార్హం. టిఆర్ఎస్ కేవలం మూడు బూతుల్లో మాత్రమే ఆదిక్యం కొన సాగించగా మిగతా బూత్‌లలో కాంగ్రెస్ ఆదిపత్యం కొనసాగించింది.

కాంగ్రెస్ సంబరాలు..

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఫామ్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సవం ఆకాశాలుంటుంది గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చారు ఇదే రకంగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. సీట్ల పంపిణీ పేరు మహబూబాబాద్ నిజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఊహించని విధంగా అధిక మెజార్టీ దీంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహం మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సీతక్క గెలుపుతో సంబరాలు

నవతెలంగాణ-గంగారం



కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థి ఎమ్మెల్యే సీతక్క 33700 భారీ మెజార్టీతో గెలవడంతో గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీతక్క అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై సీతక్క అంటూ నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం తలపించింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాధారావు కొమురయ్య జిల్లా నాయకులు గిరగాని శంభయ్య, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం జంపయ్య, గుండగాని శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను అశోక్, బొమ్మగాని వెంకన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్ గిరగాని ప్రవీణ్ గ్రామ పార్టీ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి తన సమీప ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పై 46వేల 42 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది. పాలకుర్తి నియోజకవర్గం లో మొత్తం ఎన్నికల కౌంటింగ్ పరిశీలిస్తే 14 టేబుల్స్ లో 21 రౌండ్లుగా కౌంటింగ్ నిర్వహించారు. నియోజకవర్గంలో మతం రెండు లక్షల 51 వేల 490 ఓట్లు ఉండగా రెండు లక్షల 18వేల 484 ఓట్లు పోలైనాయి. రౌండ్ రౌండ్ కు అధిక్యత చాటుతూ పోయిన యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటిసారి మహిళ కాంగ్రెస్ అభ్యర్థి అనుమాండ్ల యశస్విని రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పై 46,402 ఓట్ల ఆదిత్యంతో గెలుపొందారు.

అసెంబ్లీలో అతి చిన్న వయస్సు ఉన్న ఎమ్మెల్యే.....

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో అతి చిన్న వయస్సు 26 సంవత్సరాలు ఉన్న యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. రాష్ట్రంలో మరో అతి చిన్న వయస్సు ఉన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఉన్నారు. వీరి ఇరువురి వయస్సు 26 సంవత్సరాలు కావడం విశేషం. 26 సంవత్సరాలకే మొదటిసారిగా రాజకీయాల్లోకి వచ్చి ఘన విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెడుతూ చరిత్ర సృష్టించారు.

కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-పెద్దవంగర



మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ యువకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై 46,402 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో పలు గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో కాంగ్రెస్ శ్రేణులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, సంబరాలు జరుపుకున్నారు. పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కాలనీలో చావడి దగ్గర సంబరాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి దిమ్మతిరిగేలా కాంగ్రెస్ పార్టీ గెలిపించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలు ప్రతి వ్యక్తికి అందిస్తామని అక్కడి నేతలు పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ... ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం



మండలం లోని మైలారం గ్రామ పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం బుల్లెట్ బైక్‌ను అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయి కిరణ్(22) అక్కడికక్కడే మృతిచెందగా పవన్ కళ్యాణ్ (21)అనే యువనే పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్ ఆయన స్నేహితుడు పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి బుద్దారంలోని బంధువుల గృహప్రవేశానికి వచ్చి వెళ్తుండగా. అతివేగంగా వచ్చిన లారీ బుల్లెట్ బైక్ కు ఢీకొట్టడంతో సాయికిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పవన్ కల్యాణ్‌కు కాలు విరగడంతోపాటు తీవ్ర గా యాలయ్యాయి. దీంతో గాయపడ్డ యువకుడిని భూపాలపల్లి ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సొంత మండలంలో సత్తన్నకు భారీ లీడ్.. కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు సొంత మండలం గణపురంలో భారీ లీడ్ వచ్చింది మండల వాసి కావడంతో ఎలాగైనా గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని ఉద్దేశంతో 17 గ్రామపంచాయతీలలో 9వేల174ఓట్ల మెజార్టీని మండల ప్రజలు అందించారు. రెండుసార్లు ఓటమి పాలైన గండ్ర సత్యనారాయణరావుకుసానుభూతితో మండల ప్రజలు సత్తన్నకు పట్టం కట్టారు. 36 పోలింగ్ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ లభించింది. గణపురంలో 2010 చెల్పూర్‌లో 1882, బుద్ధారం స్వగ్రామంలో 129 4, ఉమ్మడి కొండా పురంలో 804 చొప్పున మెజార్టీ వచ్చింది.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

భూపాలపల్లి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు 17 గ్రామ పంచాయతీలలో బాణ సంచాలు కాల్చి సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్, నాయకులు దూడపాక శంకర్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, మల్లికార్జున్, వార్డు మెంబర్ మల్లేష్, పోశాల మహేష్, జోడు ప్రదీప్, నేరెల్ల రాజు, మార్వాడి గణేష్, రాజ్ పురోహిత్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

రేగొండ : భూపాలపల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో రేగొండ పోలీస్ స్టేషన్ నుండి గ్రామపంచాయతీ వరకు కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, రేగొండ ఉపసర్పంచ్ గండి తిరుపతి, నాయకులు పట్టెం శంకర్, మేకల బిక్షపతి కొలెపాక సాంబయ్య, రవీందర్, మల్లారెడ్డి, చంద్ర మొగిలి, సదానందం, అస్లాం, రహీం, జలీల్, అజిత్, మనోజ్, వేణు సురేష్ తదితరులు పాల్గొన్నారు.









టేకుమట్ల : ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వెలుబడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణరావు 50వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందినందుకు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శీకాంత్ చారి వర్ధంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ తొలి అమరుడు కాసోజ్ శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు ఆదివారం మండలంలోని కొయ్యుర్ లో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దెంచనాల తిరుపతి. ప్రధాన కార్యదర్శి అనుపెద్ది రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009లో ఢిల్లీలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత్ చారి తొలి అమరుడన్నారు.కాసోజు శ్రీకాంత్ చారి ఆశలు కొనసాగించాలని, ఆయన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర చారి,సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్. రమణావచారి, సమ్మయ్య మల్లయ్య, బీసీ నాయకులు భద్రపు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కార్తీక మాస వనభోజనాలు

నవతెలంగాణ- కాటారం

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం కాటారం మండలం మేడిపల్లి గ్రామంలోని ఫారెస్టులో కిరాణా వర్ధక సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం, సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుడికి ప్రీతి ప్రాతమైన ఈ మాసంలో ఉసిరి చెట్టుకు పూజ చేయడం వల్ల విశేష పుణ్యాం లభిస్తుందని తెలిపారు. కిరాణా వర్తక సంఘం కుటుంబ సభ్యులు అందరూ ఒకే చోట చేరి ఉత్సాహంగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి,దారం నగేష్ కుమార్, చిట్టూరి శ్రీనివాస్, బీరెల్లి రమేష్,బొమ్మ శ్రీనివాస్,శనిగారం మల్లారెడ్డి, ఇండ్ల మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కట్ల రాజయ్య, తోడే రాజిరెడ్డి పాల్గొన్నారు.



శ్రీధర్‌బాబుకు కాళేశ్వరం ప్రసాదం అందజేసిన రాజబాబు

నవతెలంగాణ-మహదేవపూర్

ఐదవ సారి మంథని ఎమ్మెల్యే గాభారీ మెజార్టీతో ఎన్నికైన దుద్దిళ్ళ శ్రీదర్ బాబును మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటారాజబాబు, ఎంపీపీ, జెడ్పీటీసీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



శ్రీధర్‌బాబు గెలుపు సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

శాసనసభ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మాజీ మంత్రి, సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ పై 30,471 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దీంతో నియోజకవర్గంలోని ఉమ్మడి మండలంలోని వివిధ ప్రాంతాల నుండి నుండి కాంగ్రెస్ పార్టీ అలాగే ఉమ్మడి మండలంలోని వివిధ ప్రాంతాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున మంథని లోని శ్రీధర్ బాబు స్వగహానికి వెళ్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఉమ్మడి మండల కేంద్రంతోపాటు సూరారం రాపెల్లికోట, కాళేశ్వరం, బొమ్మపూర్, ఎనకపల్లి, అన్నారం మద్దులపల్లి పలుగుల, అంబటిపల్లి, కుదురుపల్లి, నాగపల్లి పూసుకుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసిన ప్రజలందరికి, తనపై నమ్మ కంతో బీఫారం ఇచ్చిన కెసిఆర్, కేటీఆర్‌కు ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ తనకు టికెట్ ఇచ్చిన నాటి నుండి పోలింగ్ వరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి, అండగా ఉన్న పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, సతీష్ రెడ్డి, కాకులమర్రి లక్ష్మణ రావుకు, ఇంచార్జులు సాంబారి సమ్మారావు, మెట్టు శ్రీనివాస్, తదితరులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తల విజయోత్సవం..







నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సీతక్క 33,700 లీడ్ తో అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతున్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాన సంచాలు పేల్చి సంబురాలు జరుపుకుంటున్నారు. కాగా మేడారంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బత్తిని రాజు, నార్లాపూర్ లో, కాల్వపల్లిల, కాటాపూర్‌లో మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, ముత్తినేని లక్ష్మయ్య మద్దూరు రాజు, రాములు, ఐరన్ షాప్ సత్యం తదితర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణ సంచారాలు కాల్చుకుంటూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సీనియర్ నాయకులు అర్రెం లచ్చు పటేల్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముద్రకోళ్ల తిరుపతి, పాక రాజేందర్, ర్యాలీ నిర్వహించారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సీతక్క అధిక మెజార్టీతో గెలవడంతో ఏటూరు నాగారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం నుండే అసెంబ్లీ ఎన్నికల ఈవీఎంల లెక్కింపు మొదలైంది. 12 రౌండ్ల వరకు నువ్వా నేనా అన్నట్లుగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు కొంచెం తేడాతో లెక్క కొనసాగింది. కాగా చివరి రౌండ్లలో కాంగ్రెస్ పార్టీ ఆదిక్య త సాధిస్తూ వచ్చింది.చివరికి కాంగ్రెస్ లెక్కింపులో ముందంజలో ఉంటూ 33700 ఓట్లను అధికంగా సాధించింది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క విజయం సాధించారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

సీతక్క విజయం.. నాయకుల సంబరాలు

గోవిందరావుపేట : ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి అనసూయ సీతక్క 33700 భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం సంబ రాలు జరుపుకున్నారు. మండలంలోని పసర గ్రామానికి చెందిన జక్కు రణదీప్ గౌడ్ యువ కాంగ్రెస్ నేత ఆధ్వర్యంలో పసర నుండి మేడారం వరకు కాలినడకన వెళ్లి సీతక్క గెలుపును సెలబ్రేట్ చేసుకున్నారు. అక్కడ సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లించి విజయోత్సవం జరుపుకున్నారు. మహిళలు హెూలీ పండుగను మించి రంగులు చల్లుకుంటూ సీతక్కకు ములుగులో తిరుగు లేదంటూ నినాదాలు చేస్తూ విజయోత్సవం జరుపుకున్నారు. నిన్నటి వరకు ఒకింత తద్దతగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం నుండి మధ్యాహ్నం నుండి మరి ఆపేందుకు కూడా ఆగని పరిస్థితుల్లో ఉత్సాహంతో గంతులు వేస్తూ విజయాన్ని విజయోత్సవంతో సెలబ్రేట్ చేసుకున్నారు.

కాళేశ్వరం దేవస్థానం ఆదాయం

రూ.2లక్షల 82వేలు

నవతెలంగాణ- మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం వివిధ రకాల పూజ అభిషేకాలు కార్యక్రమాల ద్వారా, పులిహెూర,లడ్డు ప్రసాదాల ద్వారా రూ.2,82,000 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో మహేష్ తెలిపారు.

సీతక్కకు పట్టం కట్టిన ములుగు ప్రజలు

- **33700 మెజార్టీ తో హ్యాట్రిక్ విజయం**

నవతెలంగాణ - ములుగు



ములుగు నియోజకవర్గం లో 45 రోజుల నుండి నిద్ర మాని, అహర్నిశలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నన్ను భయ భ్రాంతులకు గురి చేశారని, అయిన నా నియోజకవర్గ ప్రజలు నాకు అండగా ఉండి గెలిపించారని సీతక్క అన్నారు. ఆదివా రం సీతక్క గెలిచిన అనంతరం ములుగు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానుల కోలాహలం,కేరింతలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి పెద్ద పెద్ద నాయకులను తీసుకు వచ్చి మీటింగ్ ఏర్పాటు చేసినా ఎవరికి భయపడకుండా ములుగు నియోజకవర్గ ప్రజలు నాకు అండగా ఉంటారని ఖచ్చితంగా నేను గెలుస్తానని ధైర్యంతో ముందుకు సాగానని సీతక్క అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిచిన అనంతరం జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి పది సంవత్సరాల పాలనలో ఉద్యోగులను ఇబ్బంది పెడుతూ తెలంగాణ రాష్ట్రంలో పీజీలు డిగ్రీలు చేసిన యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడింద న్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 2009లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశారని అన్నారు. అయినప్పటికీ 10 ఏండ్లలో బీఆర్ఎస్ పథ కాలు ఎవరికి అమలు కాలేదని అన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచారని అన్నారు. అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు.

నాగజ్యోతిపై సీతక్క గెలుపు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ములుగులో రెండోసారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దనసరి అనసూయ(సీతక్క) 33700 మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్? బడే నాగజ్యోతిపై గెలుపొందారు. ఆదివార కౌంటింగ్ చేపట్టిన జిల్లా ఎన్నికల అధికారులు మొత్తం 1,85,830 ఓట్లకు గాను 22రౌండ్లలో లెక్కింపు ప్రారంభించారు. మొదటి నుంచి ఎమ్మెల్యే సీతక్కకు ప్రతీ రౌండ్‌లో మెజారిటీ లభించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులతో సహా 11మంది బరిలో నిలిచారు. పోస్టల్ బ్యాలెట్‌లో మొత్తం 1767 పోల్ కాగా 1358 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కకు పడ్డాయి. 248 బీఆర్ఎస్ అభ్యర్థి నాగాజ్యోతి కి, బీజేపీకి 126 ఓట్లు పడ్డాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ నెలకొంది. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్లతో కలిపి మొత్తం సీతక్కకు 1,02,267ఓట్లు రాగా, బడే నాగజ్యోతికి 68,567ఓట్లు లభించాయి. బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి చందూలాల్? కుమారుడు డాక్టర్? ప్రహ్లాద్ కు 5388 ఓట్లు లభించగా ఓట్ల లెక్కింపు సందర్భంలో రెండో రౌండ్ పూర్తి కాగానే కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. బీఎస్పీ అభ్యర్థి భూక్య జంపన్నకు 1347, స్వతంత్ర్య అభ్యర్థి ఎం.వెంకటేశ్వర్లుకు 3708 ఓట్లు వచ్చాయి. నోటాకు 1937 ఓట్లు పడినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి అంకిత్,







ఎన్నికల పరిశీలకులు రత్నాకర్ ఝా సమక్షంలో ఆర్వో ఎమ్మెల్యే సీతక్కకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ములుగులో సంబురాలు జరుపుకున్నారు.



భద్రాచలంలో..

బీఆర్ఎస్‌దే గెలుపు

నవతెలంగాణ-వెంకటాపురం

తెలగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో మొదటిసారి బీఆర్ఎస్‌ను గెలుపు వరించింది. కాంగ్రెస్ అభ్యర్థి పొందే వీరయ్యపై బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ 6314ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పొందే వీరయ్యకు 46293 ఓట్లు పడగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్‌కు 52, 612 ఓట్లు పడ్డాయి. మొత్తం మీద ఎట్టకేలకు భద్రాచలం గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలనే కల నెరవేరింది.

భూపాలపల్లిలో కాంగ్రెస్ పై చేయి..

- **ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు గెలుపు**

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్ని కల కౌంటింగ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎన్నికలఫలితాలు వెలువడి అభ్యర్థుల భవితవ్యం బయటపడింది. ఈ సారి ఇద్దరి మధ్య పోటీహెూరాహెూరీ జరుగగా భూపాలపల్లి గడ్డ..కాంగ్రెస్ అడ్డగా మారింది. ఫలితాలతో ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు ఊహించని విధంగా 52,699 భారీ మెజార్టీతో విజయం సాధించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల కౌంటింగ్‌లో 23 రౌండ్లో కాంగ్రెస్ కు మొదటి రౌండ్ నుండి సుమారు 2000 చొప్పున లీడుతో దూసుకుపోయింది. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా 23 మంది బరిలో ఉన్నప్పటికీ, అందులో ఇద్దరు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య మాత్రమే కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది.





52699 భారీ మెజారిటీ...

భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 15 వేలకు మించి మెజారిటీ రాలేదు. భూపాలపల్లి నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుంచి మూడుసార్లు ముగ్గురు మధ్య ఉత్కంఠ పోటీలు జరగగా, ఈసారి మాత్రం ఇద్దరి మధ్య ఉత్కంఠ పోటీ జరిగింది. ఈ నేపథ్యంలో మెజారిటీ తలకిందులైంది. మొట్టమొదటిసారిగా భూపాలపల్లి నియోజకవర్గంగా ఏర్పడగా, జనరల్ కు కేటా యించారు. పరకాల నియో జకవర్గం నుంచి విడిపోయి నియో జకవర్గంగా ఏర్పడిన భూపాలపల్లిలో మొదటి సారిగా 2009లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి 11,972 మెజారిటీతో గెలుపొం దారు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరికొండ మధు సూదనాచారి 7.214 మెజార్టీతో గెలుపొందారు. 2018లో అప్పటి ఏఐఎఫ్‌బీ ఎమ్మె ల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి 15, 635 మెజారిటీతో గెలుపొందారు. గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,73,633 ఓటర్లకు గాను 2,24,432 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా భూపాలపల్లిలో 82.02 శాతం పోలింగ్ జరిగింది. ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా 224432, పోల్ కాగా బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డికి 70417 రాగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 1,23,116 ఓట్లు రాగా 52699 మెజారిటీతో గెలుపొందారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన కౌంటింగ్ తర్వాత ఎమ్మెల్యే గా గెలుపొందిన గంగ సత్య నారాయణరావుకు రిటర్నింగ్ అధికారి కే రమాదేవి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరం

- **డిపాజిట్లు కోల్పోయిన బిజెపి,బిఎస్పీ పార్టీలు**
- **రెండవ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట**
- **విజయ పత్రాన్ని అందుకున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మంథని నియోజక వర్గ ఎమ్మెల్యేగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిపేస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్‌బాబు 5వ సారి 30,475 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొంది,ఎన్నికల రిటర్నింగ్ అధికారితో విజయ పత్రాన్ని అందుకున్నారు. మంథని నియోజకవర్గంలో 2.36,442 ఓట్లు ఉండగా,1,95,635 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్ బాబుకు 1,01, 796 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుకర్‌కు 71,321 ఓట్లు, బీజేపీ అభ్యర్థి 5,642 ఓట్లు, బిఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డికి 2,878 ఓట్లు,నోటాకు 760 ఓట్లు పోలైయ్యాయి. అత్యధికంగా 30,475 ఓట్లతో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా గెలుపొందగా, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుకర్ రెండవ స్థానంలో నిలిచారు. బిజెపి,బీఎస్పీ అభ్యర్థులు సునీల్ రెడ్డి, నారాయణరెడ్డితోపాటు 19మంది డిపాజిట్లు కోల్పోయారు. 14 టేబుళ్లు, 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేశారు.

రికార్డు బ్రేక్...



మంథని సెగ్మెంట్‌లో దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఐదోవసారి గెలుపొంది రికార్డు సృష్టించారు. గతంలో పివి నరసిం హరావు నాలుగు సార్లు గెలుపొందారు. దుద్దిళ్ల శ్రీపాదరావు మూడుసార్లు గెలుపొందారు. ఇప్పుడు శ్రీదర్ బాబు ఐదు సార్లు గెలుపొంది రికార్డు సృష్టించారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీదర్ బాబు 5వ సారి భారీ మెజార్టీతో గెలుపొం దడంతో మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు,మహిళ నాయకురాళ్లు,కార్యకర్తలు స్వీట్లు పంచి,బాణా పంచా పెల్సి సంబరాలు నిర్వహించారు.



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసేల్ అధ్యక్షుడు దండు రమేష్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షు రాలు కొండ రాజమ్మ,ప్రధాన కార్యదర్శి ఏనుగు నాగరాని, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్,ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి,సర్పంచ్‌లు జగన్ నాయక్, రాజు నాయక్,జనగామ స్వరూప బాపు, చెంద్రయ్య మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్,మాజీ ఎంపిపి ఇస్నపు రవి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
9
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

తుస్సుమన్న బీఆర్ఎస్

- మానుకోటలో బీఆర్ఎస్ అభ్యర్థికి చేదు అనుభవం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని అట్టహాసంగా ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్‌కు చేదు అనుభవం ఎదురైంది. గెలుపే లక్ష్యంగా అహర్నిశలు ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌ను ప్రజలు కనివిని ఎరుగని రీతిలో తిరస్కరించారు. మానుకోట చరిత్రలో ఏ ఒక్క అభ్యర్థికి ఇంత చేదు అనుభవం ఎగరలేదు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని జిల్లాను అన్నిరంగాలలో అభివృద్ధి చేశానని చెప్పుకున్న శంకర్ నాయక్ మాటలను ప్రజలు తెలంగాణ వచ్చిందని మానుకోట జిల్లా అయిందని మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రభుత్వ వైద్యశాల విద్యా వైద్య రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించామని, త్రాగు,సాగునీరు మౌలిక సదుపాయాలు రోడ్లు విద్యుత్ రంగాలలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రచారం చేసుకున్న శంకర్ నాయక్‌ను ప్రజలు విశ్వసించలేదు శంకర్ నాయక్ గెలుపు కోసం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎంపీ వద్ది రాజు రవిచంద్ర, మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి జెడ్పీ చైర్మన్ ఆంగోతి బిందు, ప్రచారం నిర్వహించారు. హంగు ఆర్భాటంతో మానుకోటను ప్రచారం లోహోరు ఎక్కించారు. కానీ టిఆర్ఎస్‌ను గెలిపించలేకపోయారు పరోక్షంగా టిఆర్ఎస్ వ్యతిరేక ఓటు బ్యాంకు చీల్చేందుకు ప్రధాని మోడీ కూడా సభ పెట్టారు. కానీ బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్‌ను గెలిపించలేకపోయారు.

గులాబీ ఇలాకలో పైసల లొల్లి

- పంచిన పైసలన్నీ ఏడవాయే..?
- లీడర్లపై నాయక్ గుస్సా..?
- ఫలితాలపై బీఆర్ఎస్ పోస్టుమార్టం..?
- అజ్ఞాతంలోకి వెళ్లిన లీడర్లు..?

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో గులాబీ ఇలాకలో పైసల లొల్లి ప్రారంభమైంది. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఏకచత్రాధిపత్యంగా ఏలుతున్న నాయకులు తాము గెలుస్తామని 100% నమ్మకంతో ఉన్నారు తమకు ఎదురులేదని బలమైన ప్రతిపక్షం లేదని కాంగ్రెస్‌కు క్యాడర్ లేదని బలమైన లీడర్లు లేరని ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు బలహీనమైన అభ్యర్థులని బిఆర్ఎస్ నేతలు భావించారు. కాంగ్రెస్ అభ్యర్థులకు రాజకీయ అనుభవం లేదని పోల్‌మేనేజ్మెంట్ లేదని గ్రామస్థాయిలో పైసల్ మేనేజ్ చేసే కార్యకర్తలు కూడా లేరని భావించారు. గులాబీ దండు గ్రామ గ్రామాన విస్తరించి కాంట్రాక్టర్లుగా రియల్ వ్యాపారులుగా సెటిల్మెంట్ పైరవీకారులుగా ఆర్థికఅంగ బలంతో ఉన్నారని నాయక్‌లు భావించారు. అంతేకాక ఆర్థిక లావాదేవీలలో నాయకులు స్థానిక లీడర్లను పక్కనపెట్టి తమ బంధుమిత్రులను దూరపు చుట్టాలను రంగంలోకి దింపారు. ఈ పరిణామం గులాబీ కోటలోని ఆత్మ అభిమానం కలిగిన లీడర్లకు తీరని శోకం మిగిలించింది ఎవరికివారు గులాబీ కోటలో నష్టపోయి కష్టపడి ఆర్థికంగా చితికిపోయిన లీడర్లు తమకు ఎందుకులే అని చేతులెత్తేశారు. సర్కారులో ఉన్న అధికారుల పనితీరు అగమ్య గోచరంగా ఉండడం లీడర్లు పట్టించుకోకపోవడం అధికార యంత్రాంగంలో పెరిగిన అవినీతి ప్రజలను తీవ్ర మానసిక శోభకు గురిచేసింది. ప్రజాస్వామ్య దేశంలో బలహీనమైన ప్రజల చేతిలో ఓటు ఆయుధంగా మారింది. గులాబీ దండు చేతిలో నలిగిన తాడిత పీడిత ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని వచ్చిన కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక తీవ్ర మానసిక శోభనం అనుభవించారు. విరసే తమ ఆక్రోషాన్ని ఓటు రూపంలో వెల్లడించారు. ఆత్మాభిమానం కోసం జరిగిన తెలంగాణ పోరాటాన్ని మరొక్కసారి గుర్తు చేసుకున్న ప్రజలు తమ ఆత్మ అభిమానం గులాబీ దండులో లేదని కాంగ్రెస్ చేతిలో ఉందని గుర్తించారు. వేరాసి కాంగ్రెస్కు పట్టం కట్టడానికి నిర్ణయించారు కానీ ఇదేమి గుర్తించని గులాబీ నాయకులు తన అహంకారాన్ని కొనసాగిస్తూ పోయారు.ప్రజలు తమ చెప్పు చేతుల్లో ఉండాలని ఉంటారని వారికి గత్యంతరం లేదని వేరే మార్గం లేదని భావించారు. అయితే ఇదేమి గుర్తించని నాయకులు ప్రజల ఓట్లను డబ్బుతో ఇరవేసి కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేశారు. ఈ పరిణామంపై ఓటర్లు కాంగ్రెస్కు ఓటు ఎత్తడంపై లీడర్లు సైతం షాక్కు గురయ్యారు. తాము గ్రామంలో ఎంతో సేవ చేశామని తమకు ఓట్లు పడతాయని గెలుస్తామని నాయకుల వద్ద ప్రగల్బాలు పలికారు. చివరికి మెజారిటీగా కాంగ్రెస్కు గెలుపుదక్కడం టిఆర్ఎస్కు పరాభావం దక్కడం లీడర్లు దీర్ఘించుకోలేకపోతున్నారు.ఈ క్రమంలో తాము పెట్టిన ఖర్చులు పంచిన పైసలు ఎక్కడ పోయాయని పోస్టార్టం చేసే పనిలో నిమగ్నం అయినట్లు సమాచారం ప్రతి గ్రామంలో బూత్ వైజ్ గా ఓట్లను బేరీజు వేయడానికి నిర్ణయించినట్లు సమాచారం. కాంగ్రెస్ సునామీలో తాము ఏమీ చేయ లేమని చేసేది కూడా ఏమీ లేదని ప్రజలను విస్మరించి నందున ఈ గతి పట్టిందని నేతలు భావిస్తున్నారు.

జనగామలో కారుదే హవా

- పాలకుర్తిలో కాంగ్రెస్ ఘనవిజయం

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాలో కారు హవా కొనసాగింది.నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికలకు ఆదివారం జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని వీవీ అయితే ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో జనగామ,స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాలలో బిఆర్ఎస్, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించాయి. 35 ఏళ్ల చరిత్రలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయానికి ఎదురు దెబ్బ తగిలింది. కాంగ్రెస్ అభ్యర్థిని యశ్విని రెడ్డి చేతిలో మంత్రి దయాకర్ రావు ఘోరంగా ఓడిపోయారు. రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుంటే జనగామ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాలలో ఆ ప్రభావం స్టేషన్‌ఘన్పూర్‌లో కడియం శ్రీహరిని విజయకేతన్ ఎగరవేశారు. జనగామ నియోజకవర్గంలో తమ సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డిపైన 15,783 ఓట్ల మెజారిటీతో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించారు. అలాగే స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో సమీప అభ్యర్థిని కాంగ్రెస్ అభ్యర్థిని ఇందిరా పైన టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి 7779 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పైన రాజకీయ అనుభవం లేని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డి 47129 మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మూడు నియోజకవర్గంలో సమీప ప్రత్యర్థి ఓట్లను పరిశీలించినట్లయితే జనగామ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి పళ్ల రాజేశ్వర్ రెడ్డికి 98,975 ఓట్లు పొందగా సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి 83,192 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్ నుండి 20వ రౌండ్ వరకు బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓట్ల లీడ్ వస్తూనే ఉంది. జనగామ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు టిఆర్ఎస్‌కు 418 కాంగ్రెస్కు 1053 బిజెపికి 139 ఓట్లు పోలయ్యాయి. అలాగే స్టేషన్ఘన్పూర్‌లో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగారపు ఇందిరాకు 93917 ఓట్లు రాగా టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి101696 ఓట్లు పోలు కాగా 7779 కోట్ల మెజార్టీతో కడియం శ్రీహరి గెలుపొందారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్లు టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి 457, కాంగ్రెస్ అభ్యర్థికి 708 ఓట్లు పోలయ్యాయి. పాలకుర్తి నియోజకవర్గంలో విజయ ఢంక మోగించిన యశస్విని రెడ్డికి 1,25,414 ఓట్లు రాగ సమీప అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు 78,285 ఓట్లు రాగా 47,129 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. పాలకుర్తి పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినికి 1180, టిఆర్ఎస్ అభ్యర్థికి 418 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి.శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన టిఆర్ఎస్ అభ్యర్థులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి ఆర్వోల చేతుల మీదుగా గెలుపు పత్రాలను పొందారు.

కాంగ్రెస్ నేతల సంబరాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళి నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్, కార్యదర్శి కాసం చిన్న లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెల్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సెంటర్ వద్ద మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు వచ్చి టపాసులు పేల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు నేడు సంతోషంగా ఉందని అన్నారు ఇన్ని రోజులు బంధీలో ఉన్నట్లుగా ప్రజలు ఆ పార్టీలో అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. నేడు మురళి నాయక్ అభ్యర్థులను గెలిపించుకోవాలని గ్రామంలోని ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా మంచి అభ్యర్థిని ఎంచుకునేందుకు ముందుకు వచ్చి అతి భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారన్నారని ఈ విజయం ప్రజలదన్నారు. తెలంగాణ ప్రజలు ఆత్మబలిదానం చేసుకుంటున్న తరుణంలో తెలంగాణ ఇచ్చి తీరాలైన ఉద్దేశంతో ఎన్ని కష్టాలు వచ్చినా తెలంగాణ ఇచ్చి తీరిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ చేతిలో ప్రజలు ఎన్ని రోజులు నరకయాతన అనుభవించారన్నారు. ఈరోజు అసలైన తెలంగాణ వచ్చిందని సంబరాలు నిర్వహించుకున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం సోనియాగాంధీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల మౌనేందర్, మద్ది రాజేష్, పులి వెంకన్న, సలుగు పూర్ణచందర్, వారిపల్లి పూర్ణచందర్, కాసం రంజిత్ రెడ్డి, పెరుమాండ్ల మురళి, వలబోజు వెంకటేశ్వర్లు, ఆకుల కొమురెల్లి, గడ్డం అరుణ్ కుమార్, కొంపల్లి శ్రీశైలం, పులి శ్రీను, మౌలానా, జగ్జీవన్, జిలకర యాలాద్రి, బాలాజీ నాయక్, మంగమ్మ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

డోర్నకల్ ఎమ్మెల్యేగా రామచంద్రనాయక్

- కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ప్రజలు



నవతెలంగాణ-చిన్నగూడూరు

తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆదివారం మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ కాలేజీలో జరిగిన కౌంటింగ్ ఎన్నికల్లో డోర్నకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ రామచంద్రనాయక్ (114873) బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ (62169) పై పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపు కొని 53131 భారీ ఓట్ల మెజార్టీతో నియోజకవర్గంలోనే రికార్డ్ స్థాయిలో రామచంద్ర నాయక్ గెలుపొందారు.పోస్టల్ బ్యాలెట్‌ఓట్లు (714) రామచంద్రనాయక్, (287) రెడ్యానాయక్ పడ్డాయి. డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి భూక్య సంగీత తో పాటు 13 మంది డిపాజిట్ కోల్పోయారు. మొత్తం 19 రౌండ్లలో భారీ విజయాన్ని సంపాదించారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎవరు గెలిచినా కొద్దిపాటి మెజార్టీతో గెలుపొందుతారని రాజకీయ నాయకులు విశ్లేషకులు తెలిపారు. కొన్ని సర్వేలో కాంగ్రెస్ 20వేల మెజార్టీతో గెలు పొందుతుందని అనుకున్నారు. కానీ ఊహించని విధంగా భారీ మెజార్టీ రావడంతో ఓటర్లు నాడిని పసిగట్టలేమని తేలిపోయింది. భారీ మెజార్టీతో గెలు పొందిన అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు పోలింగ్ కేంద్రానికి చేరుకొని పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

ప్రజలు గెలిచారు : రామచంద్రనాయక్

రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని ప్రజలు ఇచ్చిన తీర్పుకు నిబద్ధతగా ఉండి పని చేస్తానని. రాజకీయంలో రెడ్యానాయక్ చాలా సీనియర్ అని అతని అనుభవాలను కూడా తీసుకుంటానని అన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ మండల నాయకులకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు, గ్రామ అధ్యక్షులకు ప్రజలకు ఓటర్లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంతో సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమానత్వం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.

డోర్నకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలు..!

- 53,131 ఓట్ల మెజార్టీతో రామచంద్రనాయక్ విజయం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. 14 టేబుల్ ,19వ రౌండ్ లల్లో ఓట్లు లెక్కించగా, బిఆర్ఎస్ అభ్యర్థిగా డిఎస్ రెడ్యా నాయక్ కు 62, వేల 129 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ 1,14,873 ఓట్లు సాధించి భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. నేను పక్కా లోకల్ అంటూ రెడ్యానాయక్ చేసిన ప్రచారాన్ని ప్రజలు పెద్దగా పట్టించుకున్న పరిస్థితి లేదు. 2014లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి అవకాశ రాజకీయాల కోసం కన్నతల్లి లాంటి పార్టీని వదిలి బీఆర్ఎస్ లో చేరారని ఆరోపణలు ఉన్నాయి. అప్పటినుండి కరుడుగట్టిన కాంగ్రెస్ ఎ దులు రెడ్యానాయక్‌ను ఓడించడం కోసం ఈసారి గిరిజన ఓటర్లు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి ఓడించారు. 2018లో కొద్ది తేడాతో ఓడిపోయిన రామచంద్రనాయక్, కష్టాలను నష్టాలను దిగ మింగుతూ కాంగ్రెస్ జెండా కోసం ఒంటరిగా నిలబడిన ఏకైక నాయకుడు రామచంద్రనాయక్, ఆయన శ్రమ కృషి ఫలితంగానే ఇప్పుడు అంతకుమించి డబల్ మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఆయన విజయం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు. కాగా నామీద విశ్వాసంతో అఖండ విజయం సాధించిపెట్టిన నియోజకవర్గ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు రామచంద్రనాయక్ కృతజ్ఞత అభినందనలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద నుండి సతీమణి డాక్టర్ ప్రమీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విక్టరీ చూపుతూ అందరికీ కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ప్రతి కార్యకర్త కాపాడుకుంటానని ఆయన గతంలోని ప్రకటించిన విషయం తెలిసింది.

ప్రజల తీర్పుకు కట్టుబడి ఉంటాం

- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ

ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉంటామని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు కేంద్రంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తమకు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రతిపక్షంలో కూర్చొని ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ప్రతిపక్షంలో ప్రజ అవసరాలను సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పదిహేనులలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు పైన సమీక్ష చేసుకుంటామన్నారు. జనగామ ప్రజలు చైతన్యవంతులని తమపై నమ్మకం ఉంచి తమను గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌ది ప్రజల గెలుపే: కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాంగ్రెస్‌ది ప్రజల గెలుపేనని కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, కార్పోరేటర్ కంటెస్ట్ అభ్యర్థి నన్నెంశెట్టి స్వామిలు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సంబురాల వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికార పార్టీ అహంకారపూరితమైన ప్రవర్తనతోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఇది నిజంగా కాంగ్రెస్ గెలుపు కాదని ఇది ప్రజల గెలుపేనని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్‌ను అక్కున చేర్చుకున్నారని వారికి ఏమిచ్చినా రుణం తీరనిదన్నారు. ప్రజల కోసం, ప్రజాసంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పాలకులు శక్తివంచనలేకుండా పనిచేసి రుణం తీర్చుకునేందుకు పాటుపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మెన్‌లు జన్ను రవీందర్, పుల్ల జార్జ్, మాజీ జడ్పీటీసీ పోతరాజు ప్రభాకర్, నన్నెంశెట్టి రుషి, మాజీ సర్పంచ్‌లు పుల్ల రవీందర్, ఉపసర్పంచ్‌లు సాయిని రామరాజు, బల్సుకూరి శ్రీనివాస్, మాజీ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, గొర్రె రమేష్, వేల్పుల సంపత్, పర్శ సతీష్, కోడెల మురళి, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో కాంగ్రెస్‌దే గెలుపు..
అభ్యర్థుల జాతకాలు తారుమారు..

నవతెలంగాణ-హసన్‌పర్తి


వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థుల జాతక ఫలితాలు ఆదివారం వెలవడ్డాయి. ఆదివారం విడుదల చేసిన ఎన్నికల ఫలితాలలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు విజయం సాధించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు మధ్య పోటీ అధికం కావడంతో గెలుపు తమదేనంటూ ఎవరి దీమా వారు వ్యక్తం చేశారు. గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ లక్ష మెజారిటీ ఓట్లతో గెలుస్తానన్న దీమాతో ఉండగా ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు మాత్రం ప్రజలు తమ వైపే ఉన్నారని గెలుపు దీమాను వ్యక్తం చేశారు. ఇరు పార్టీల అభ్యర్థుల మధ్య జరిగిన పోటాపోటీలో ఎన్నికల ఫలితాలలో ప్రజలు డబ్బు, మద్యం వంటి ఏ ఇతర ప్రలోభాలకు లొంగకుండా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు భారీ షాక్ ఇచ్చారు. ఈ ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు 87,238 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజుకు 1,06,696 ఓట్లు వచ్చాయి. ఈ ఫలితాలలో ఆరూరి రమేష్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు 19,458 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. ఇదిలా ఉండగా గతంలో ఎమ్మెల్యేగా సేవలందించిన తనకు ప్రజల మద్దతు ఉందంటూ బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్‌కు 12,275 ఓట్లు వచ్చాయి. వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ ఎన్నికల ఫలితాలలో 20వ రౌండ్ పూర్తి అయ్యే సరికి కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజుకు 18527 ఓట్లు అత్యధిక మెజారీటీతో పాటు1500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు విజయదరహాసంతో నియోజకవర్గ ఓటర్లకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌కు అసమ్మతి సెగ కొంప ముంచింది

వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో రేకెత్తిన అసమ్మతి సెగ ఆ పార్టీకి తీవ్ర నష్టమే జరిగింది. ఆ పార్టీ శ్రేణులు తమదే గెలుపని చెప్పినప్పటికి నియోజకవర్గ ప్రజల ఓటును బ్యాలెట్ వరకు చేర్చలేకపోయారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి, హసన్‌పర్తి మండలాల్లో ఎన్నికలకు ముందు నుంచే ఈ అసమ్మతి సెగ ఆ పార్టీని వెంటాడిందనే చెప్పవచ్చు. డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు నేతృత్వంలో కొంత మంది అసమ్మతి వాదులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు మొదటి నుంచే వ్యతిరేకం కావడంతో అప్పట్లో మంత్రిని కలిసి వినతి పత్రం కూడా సమర్పించారు. ఆ పార్టీ అదిష్టానం నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌ను మార్చి ఆయన స్థానంలో ఇంకొకరికి సీటు కేటాయించకపోవడం కూడా ఆ పార్టీకి కలిసి రాలేదనే భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు పార్టీలోనే అసమ్మతి సెగతో పార్టీ పటిష్టత దెబ్బతినడం, మరో వైపు కొంత మంది ప్రజాప్రతినిధులు పార్టీని వదిలి ఇతర పార్టీల కండువా కప్పుకోవడంతో వారిని బుజ్జగించి తిరిగి పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నం చేయకపోవడం కూడా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గెలుపుకు గొడ్డలి పెట్టులాగే కనిపించిందన్న వాదనలు కూడా ఉన్నాయి. అప్పట్లో డీసీసీబీ చైర్మెన్, ఎమ్మెల్యే వర్గీయులకు నచ్చజెప్పి పార్టీకి నష్టం జరగకుండా చూడాలని అదిష్టానం ఆదేశాల జారీ చేసినప్పటికి వారి మధ్య సయోధ్య లేకపోవడంతో వారి మధ్య మరింత దూరం పెరగడం కూడా ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు కలిసి రాలేదనే చెప్పవచ్చు. స్వంత పార్టీలోనే ఎమ్మెల్యే అభ్యర్థికి తీవ్ర వ్యతిరేకత రావడం, ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడి ప్రవర్తన కూడా ఆ పార్టీ అభ్యర్థి గెలుపులో కలిసిరాలేదనే చర్చ జరుగుతుందో. నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో పాటు చోటామోటా నాయకులు, కార్యకర్తలను కూడా లెక్కచేయకపోవడం వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం కూడా ఆ పార్టీ శ్రేణులకు తీవ్ర అసంతృప్తే మిగలడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ విజయానికి అవరోధాలుగానే కనిపిస్తున్నాయని పలువురు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

శ్రీకాంతాచారి త్యాగాలు వృధా కానివ్వం

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసుకున్న కాసోజు శ్రీకాంతా చారి త్యాగాలను వృధా కానివ్వమని మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్‌లు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 11 వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల రవిపాల్, యూత్ మండల అధ్యక్షులు డిజే నాగరాజు, నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, మారెపల్లి కటయ్య, రాజేందర్, రాజు, రమేష్, రఫీ, సాదిక్, ప్రపంచరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు..











నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కౌంటింగ్ ను ఆదివారం వెల్లడించగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్ నందు వరంగల్ పశ్చిమ, తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట పరకాల నియోజకవర్గాల అభ్యర్థుల ఓట్ల లెక్కింపులలో కాంగ్రెస్ అభ్యర్థులు ముందు స్థానాల్లో నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందారు, ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు జరిగింది. ఐదు నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుతో మార్కెట్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రజల నమ్మకాన్ని నిలబెడతా
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతానని, ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపించినందుకు కష్టపడి పని చేస్తాను. పేద ప్రజల భూములను దోచుకున్న భూ కబ్జాదారులు వెంటనే అట్టి భూములను ప్రజలకు ఇవ్వాలని లేనిపక్షంలో ఎంత దూరమైనా వెళ్తానన్నారు, తనను వడ్డే పెల్లిలో ప్రచారం చేయనివ్వకుండా అడ్డుపడిన వారికి బుద్ధి చెప్పడానికి వడ్డేపల్లి పోచమ్మ దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి తన విజయోత్సవ ర్యాలీని ప్రారంభిస్తామన్నారు..

ప్రజల మార్పు గెలిపించింది
పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేపూరి

టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను చూసి విసిగిపోయిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను చూసి మార్పు కోరుకొని తమను గెలిపించారని, ఐదు సంవత్సరాల పాటు ప్రజల కొరకు పని చేస్తానన్నారు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు అందజేస్తూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ అభివద్ధి కొరకు పని చేస్తానన్నారు..

ఇందిరమ్మ పాలన వస్తుంది
నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి

రాష్ట్రాన్ని దోచుకున్న రాబందుల పాలన పోయి అతి త్వరలో ఇందిరమ్మ పాలన వస్తుందని ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు, ప్రజలు మార్పు కోరుకొని ముందడుగు వేశారని, వారు ఆశించిన విధంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివద్ధి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అయితే అప్పుల్లో ముంచింది టిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

ప్రజలు అనుకుంటే ఏదైనా చేస్తారు
వరంగల్ తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ..

టిఆర్ఎస్ పాలన చూసిన ప్రజలు ఎలాగైనా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించారని, ప్రజలు అనుకుంటే ఏదైనా చేస్తారన్నారు, కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మోసం చేశారని, అమరుల త్యాగంతో సాధించిన తెలంగాణను కెసిఆర్ కుటుంబం పాలించిందన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తును మరిచి పది సంవత్సరాలు పాలన సాగించిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు కతజ్ఞతలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి, ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామన్నారు,

నా గెలుపును ప్రజలకు అంకితం చేస్తున్నా
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

కార్యకర్తల తమ గెలుపుకు నిరంతరం కషి చేశారని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ తమ గెలుపును ప్రజలకు అంకితం చేస్తూ, సోనియా గాంధీకి గెలుపును బహుమతిగా ఇస్తానన్నారు, కెసిఆర్ కుటుంబ పాలన చూసి విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించారన్నారు, నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు







నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి 65 స్థానాలు గెలిచి రాష్ట్రంలో అధికారం చెప్పటపోతుంది.ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మండల వ్యాప్తంగా హస్తం పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో టపాసులు కాలుస్తూ మీటాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకున్నారు.

దామెర:

పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపొందడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుగొండ ' దమ్మన్నపేట: దామెర' వెంకటాపూర్' ఓబులాపూర్ 'సింగరాజు పల్లి మొదలైన అన్ని గ్రామాలలో స్వీట్లు పంచుతూ టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

నల్లబెల్లి:

నర్సంపేట నియోజకవర్గం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి భారీ మెజారిటీతో గెలవగా నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు బస్టాండ్ ఆవరణంలో బాణాసంచా కాల్చి, మిఠాయి పంచుతూ, నుత్యాలు చేస్తూ ఎంతో ఘనంగా సంబరాలను నిర్వహించారు. దొంతి మాధవరెడ్డి గెలుపును ఆకాంక్షించి గ్రామంలోని వీధులలో తిరుగుతూ నినాదాలు చేస్తూ విజయోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఓట్ల లెక్కింపులో పరకాల, వరంగల్ తూర్పు ,వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల నుండి రేవూరి ప్రకాష్ రెడ్డి, కొండా సురేఖ, కె ఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిలు విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద టపసులు పేల్చి, స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ జెండాలు చేతపుని వాహనాలపై ర్యాలీలు నిర్వహించారు.

గెలిచిన అభ్యర్థులు

నియోజకవర్గం	అభ్యర్థి	సమీప అభ్యర్థి	పోలైన ఓట్లు	వచ్చిన ఓట్లు	మెజార్టీ
1. సిర్పూర్	పాల్వాయి హరీష్‌బాబు	కోనేరు కోనప్ప		63043	3043
2. చెన్నూర్ (ఎస్సీ)	వివేక్ వెంకటస్వామి	బాల్క సుమన్		87541	37515
3. బెల్లంపల్లి (ఎస్సీ)	గడ్డం వినోద్	దుర్గం చిన్నయ్య		82217	36878
4. మంచిర్యాల	ప్రేమ్‌సాగర్‌రావు	రఘునాథ్‌రావు		105486	66116
5. ఆసిఫాబాద్ (ఎస్టీ)	కోవలక్ష్మి	శ్యాంనాయక్		82,951	22832
6. ఖానాపూర్ (ఎస్టీ)	వెడ్మ బొజ్జు	జాన్సన్ నాయక్		53921	4289
7. ఆదిలాబాద్	పాయల్ శంకర్	జోగు రామన్న		66468	6147
8. బోథ్ (ఎస్టీ)	అనిల్ జాదవ్	సోయం బాపురావు		76297	23023
9. నిర్మల్	ఏలేటి మహేశ్వర్‌రెడ్డి	ఇంద్రకరణ్‌రెడ్డి		106400	50,703
10. ముధోల్	రామారావు పటేల్	విఠల్‌రెడ్డి		97501	15489
11. ఆర్మూర్	పైడి రాకేశ్‌రెడ్డి	పాద్దుటూరి వినయ్‌రెడ్డి		72,658	29,669
12. బోధన్	పి.సుదర్శన్‌రెడ్డి	షకీల్ ఆమేర్		66,963	3,062
13. జుక్కల్ (ఎస్సీ)	తోట లక్ష్మికాంతారావు	హన్మంత్‌షిండే		64,489	1,152
14. బాన్సువాడ	పోచారం శ్రీనివాస్‌రెడ్డి	ఏనుగు రవీందర్‌రెడ్డి		76,278	23,464
15. ఎల్లారెడ్డి	మదన్‌మోహన్‌రావు	జాజాల సురేందర్		86,989	24,001
16. కామారెడ్డి	వెంకటరమణారెడ్డి	కేసీఆర్		66,652	6,741
17. నిజామాబాద్ (అర్బన్)	ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త	షబ్బీర్‌అలీ	1,84,332	75,240	15,387
18. నిజామాబాద్ (రూరల్)	రేకులపల్లి భూపతిరెడ్డి	బాజిరెడ్డి గోవర్ధన్	1,95,018	78,378	21,963
19. బాల్కొండ	వేముల ప్రశాంత్‌రెడ్డి	ముత్యాల సునీల్‌కుమార్		70,417	4,553
20. కోరట్ల	డాక్టర్ కే.సంజయ్	ధర్మపురి అర్వింద్		72,115	10,305
21. జగిత్యాల్	డాక్టర్.సంజయ్	టీ.జీవన్‌రెడ్డి		70,243	15,822
22. ధర్మపురి (ఎస్సీ)	అడ్లూరిలక్ష్మణ్‌కుమార్	కొప్పుల ఈశ్వర్		91,393	22,039
23. రామగుండం	మక్కాన్‌సింగ్‌ఠాకూర్	కోరుకంటి చందర్		92,227	56,794
24.మంథని	దుద్దిళ్ల శ్రీధర్‌బాబు	పుట్టమధు		1,03,822	31,380
25. పెద్దపల్లె	విజయరమణరావు	దాసరి మనోహర్		1,18,888	55,108
26. కరీంనగర్	గంగుల కమలాకర్	బండిసంజయ్		90,438	3,169
27. చొప్పదండి (ఎస్సీ)	మేడిపల్లి సత్యం	సుంకెరవిశంకర్		90,395	37,439
28. వేములవాడ	ఆదిశ్రీనివాస్	లక్ష్మీనర్సింహారావు		71,451	14,581
29. సిరిసిల్లా	కేటీఆర్	కేకే మహేందర్‌రెడ్డి		89,244	29,687
30. మానకొండూరు	కే.సత్యనారాయణ	రసమయిబాలకిషన్		96,773	32,365
31. హుజురాబాద్	పాడికౌశిక్‌రెడ్డి	ఈటెల రాజేందర్		80,333	16,873
32. హుస్నాబాద్	పొన్నంప్రభాకర్	ఒడితెల సతీష్‌బాబు		1,00,955	19,344
33. సిద్దిపేట	టి.హరీశ్‌రావు	పూజల హరికృష్ణ		1,04,109	81,620
34. మెదక్	మైనంపల్లి రోహిత్‌రావు	పద్మాదేవేందర్‌రెడ్డి		87,126	10,157
35. నారాయణఖేడ్	పట్లోళ్ల సంజీవరెడ్డి	మహారెడ్డి భూపాల్‌రెడ్డి		90,281	5,766
36. అంధోల్ (ఎస్సీ)	దామోదర రాజనర్సింహ	చంటి క్రాంతి		1,14,147	28,193
37. నర్సాపూర్	వి.సునీతారెడ్డి	ఆవుల రాజిరెడ్డి		88,410	8,855
38. జహీరాబాద్ ఎస్సీ	కె.మాణిక్యరావు	ఏ.చంద్రశేఖర్		96,913	13,310
39. సంగారెడ్డి	చింత ప్రభాకర్	జయప్రకాశ్‌రెడ్డి		82,614	9,297
40. పటాన్‌చెరు	గూడెం మహిపాల్‌రెడ్డి	కాటా శ్రీనివాస్		1,05,387	7,091
41. దుబ్బాక	కొత్త ప్రభాకర్‌రెడ్డి	రఘునందన్‌రావు		97,451	53,707
42. గజ్వేల్	కేసీఆర్	ఈటెల రాజేందర్		1,11,244	45,283
43. మేడ్చెల్	మల్లారెడ్డి	వజ్రేష్ యాదవ్	6,37,838	1,86,017	33,419
44. మల్కాజిగిరి	మర్రి రాజశేఖరరెడ్డి	మైనంపల్లి హనుమంతురావు	4,88,807	1,25,049	49,530
45. కుత్బుల్లాపూర్	కేపీ వివేకానందా	కూన శ్రీశైలం గౌడ్	6,99,042	1,87,999	85,576
46. కూకట్‌పల్లి	మాధవరం కృష్ణారావు	బండి రమేష్	4,64,807	1,35,635	70,387
47. ఉప్పల్	బండారి లక్ష్మారెడ్డి	ఎం.పరమేశ్వర్‌రెడ్డి	5,29,396		49,030
48. ఇబ్రహీంపట్నం	మల్‌రెడ్డి రంగారెడ్డి	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	2,45,459	1,25,819	40,145
49. ఎల్‌బీ నగర్	డి.సుధీర్‌రెడ్డి	సామ రంగారెడ్డి		1,11,380	22,305
50. మహేశ్వరం	సబితా ఇంద్రారెడ్డి	శ్రీరాములు	3,02,762	99,391	26,158
51. రాజేంద్రనగర్	ప్రకాశ్‌గౌడ్	తోకల శ్రీనివాస్‌రెడ్డి	3,24,917	1,21,283	32,305
52. శేర్‌లింగంపల్లి	అరెకపూడి గాంధీ	జగదీశ్వర్‌గౌడ్	3,57,074	1,56,577	46,647
53. చేవెళ్ల (ఎస్సీ)	కాలే యాదయ్య	భీం భరత్	1,94,343	75,483	502
54. పరిగి	రామ్మోహన్‌రెడ్డి	మహేశ్‌రెడ్డి	2,01,468	98,536	24,022
55. వికారాబాద్ (ఎస్సీ)	ప్రసాద్‌కుమార్	మెతుకు ఆనంద్	1,74,296	86,478	12,672
56. తాండూర్	మనోహర్‌రెడ్డి	పైలెట్ రోహిత్‌రెడ్డి	1,73,754	84,662	6,543
57. ముషీరాబాద్	ముఠాగోపాల్	అంజన్‌కుమార్ యాదవ్	1,53,252	75,207	37,797
58. మలక్‌పేట్	అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా		6,37,838	1,86,017	33,419
59. అంబర్‌పేట్	కాలేరు వెంకటేశ్	కృష్ణయాదవ్	1,45,171	74,416	24,537
60. ఖైరతాబాద్	దానం నాగేందర్	విజయారెడ్డి	1,53,730	67,368	22,104
61.జూబ్లీహిల్స్	మాగంటి గోపినాథ్	మహమ్మద్ అజహరుద్దీన్		80328	17,300
62.సనత్‌నగర్	తలసాని శ్రీనివాస్‌యాదవ్	మర్రి శశిధర్‌రెడ్డి	1,28,263	72,557	41,827
63. నాంపల్లి	మహ్మద్ మజిద్ హుస్సేన్		4,88,807	1,25,049	49,530
64. కార్వాన్	కేసర్ మోహిద్దిన్	అమర్‌సింగ్	1,75,865	83,388	83,388
65. గోషామాల్	రాజాసింగ్		5,29,396		49,030
66. చార్మినార్	మిర్ జుల్పికర్ అలీ	మేఘరాణి అగర్వాల్	226117	89451	67025
67. చంద్రాయన్‌గుట్ట	అక్బరుద్దీన్ ఓవైసీ	సీతారామ్‌రెడ్డి	1,53,771	99776	81663
68. యాకుత్‌పుర	జాఫర్ హుస్సేన్		316666	36174	2130
69. బహదూర్‌పుర	మహ్మద్ ముబీన్	ఇనాయత్ అలీ	1,42,446	89,451	67,025
70. సికింద్రాబాద్	పద్మారావు		2,62,517	78,223	45,240
71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)	లాస్య నందిత		1,24,064	58 911	17,164
72. కొడంగల్	రేవంత్‌రెడ్డి	నరేందర్‌రెడ్డి	1,93,940	1,07,429	32,532
73. నారాయణపేట్	పర్ణికారెడ్డి	రాజేందర్ రెడ్డి	1,81,708	84,005	7,950
74. మహబూబ్‌నగర్	శ్రీనివాస్ రెడ్డి	లక్ష్మారెడ్డి	178,069	87,227	18,738
75. జడ్చర్ల	అనిరుధ్‌రెడ్డి	లక్ష్మారెడ్డి	1,79,652	89,826	18,000
76. దేవరకద్ర	మధుసుధన్‌రెడ్డి	వెంకటేశ్వర్‌రెడ్డి	194,543	97,271	500
77. మక్తల్ (కాంగ్రెస్)	శ్రీహరి	చిట్టం రామ్మోహన్‌రెడ్డి	178,069	74,914	17,525
78. వనపర్తి	మేఘారెడ్డి	నిరంజన్‌రెడ్డి	2,10,739	1,05,459	24,200
79. గద్వాల్	కృష్ణమోహన్‌రెడ్డి	సరిత	2,13,283	93,720	7,631
80. అలంపూర్ (ఎస్సీ)	విజయుడు	సంపత్ కుమార్	1,96,307	1,06,660	27,173
81. నాగర్‌కర్నూల్	రాజేష్ రెడ్డి	మర్రి జనార్దన్‌రెడ్డి	1,83,098	86,479	5431
82. అచ్చంపేట్ (ఎస్సీ)	వంశీకృష్ణ	బాలరాజ్	1,93,765	1,15,337	49,676
83. కల్వకుర్తి	కసిరెడ్డి నారాయణరెడ్డి	తల్లోజు ఆచారి	2,01,285	75,508	5,089
84. షాద్‌నగర్	వీర్లపల్లి శంకర్	అంజయ్యయాదవ్	1,94,017	76,947	6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)


అభ్యర్థి	: జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి	: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు	: 1,90,669
వచ్చిన ఓట్లు	: 91,853
మెజార్టీ	: 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)


అభ్యర్థి	: బాలునాయక్
సమీప అభ్యర్థి	: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు	: 213881
వచ్చిన ఓట్లు	: 111344
మెజార్టీ	: 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)


అభ్యర్థి	: జయవీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: నోముల భగత్
పోలైన ఓట్లు	: 202,210
వచ్చిన ఓట్లు	: 1,19,831
మెజార్టీ	: 45849

88. మిర్యాలగూడ (కాంగ్రెస్)


అభ్యర్థి	: బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి	: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు	: 1,91,235
వచ్చిన ఓట్లు	: 1.11963
మెజార్టీ	: 48684

89. హుజూర్‌గనర్ (కాంగ్రెస్)


అభ్యర్థి	: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు	: 213702
వచ్చిన ఓట్లు	: 116707
మెజార్టీ	: 44888

90. కోదాడ (కాంగ్రెస్)


అభ్యర్థి	: ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి	: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు	: 206377
వచ్చిన ఓట్లు	: 125783
మెజార్టీ	: 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)


అభ్యర్థి	: జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు	: 230564
వచ్చిన ఓట్లు	: 75136
మెజార్టీ	: 4605

92. నల్లగొండ (కాంగ్రెస్)


అభ్యర్థి	: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు	: 204137
వచ్చిన ఓట్లు	: 107405
మెజార్టీ	: 54332

93. మునుగోడు (కాంగ్రెస్)


అభ్యర్థి	: కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు	: 231197
వచ్చిన ఓట్లు	: 118781
మెజార్టీ	: 40138

94. భువనగిరి (కాంగ్రెస్)


అభ్యర్థి	: కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు	: 196077
వచ్చిన ఓట్లు	: 102744
మెజార్టీ	: 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)


అభ్యర్థి	: వేములవీరేశం
సమీప అభ్యర్థి	: చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు	: 201747
వచ్చిన ఓట్లు	: 1,32,185
మెజార్టీ	: 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)


అభ్యర్థి	: మందుల సామేల్
సమీప అభ్యర్థి	: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు	: 225237
వచ్చిన ఓట్లు	: 129535
మెజార్టీ	: 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)


అభ్యర్థి	: బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి	: గొంగిడిసునీత
పోలైన ఓట్లు	: 212102
వచ్చిన ఓట్లు	: 122140
మెజార్టీ	: 49636

98. జనగాం


అభ్యర్థి	: రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 98,975
మెజార్టీ	: 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)


అభ్యర్థి	: కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి	: ఇందిర
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,01,696
మెజార్టీ	: 7779

100. పాలకుర్తి


అభ్యర్థి	: యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి	: దయాకర్‌రావు
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,24,234
మెజార్టీ	: 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)


అభ్యర్థి	: రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి	: రెడ్యానాయక్
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,15,587
మెజార్టీ	: 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)


అభ్యర్థి	: మురళీనాయక్
సమీప అభ్యర్థి	: శంకర్‌నాయక్
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,16,644
మెజార్టీ	: 50,172

103. నర్సంపేట్


అభ్యర్థి	: మాధవరెడ్డి
సమీప అభ్యర్థి	: సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,04,185
మెజార్టీ	: 1,4185

104. పర్కాల


అభ్యర్థి	: ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: ధర్మారెడ్డి
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 72,573
మెజార్టీ	: 7,941

105. వరంగల్ పశ్చిమ


అభ్యర్థి	: కొండా సురేఖ
సమీప అభ్యర్థి	: ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 66,725
మెజార్టీ	: 15,040

106. వరంగల్ తూర్పు


అభ్యర్థి	: రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి	: వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 72,648
మెజార్టీ	: 15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)


అభ్యర్థి	: నాగరాజు
సమీప అభ్యర్థి	: అరూరి రమేశ్
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,06,696
మెజార్టీ	: 19458

108. భూపాలపల్లి


అభ్యర్థి	: సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి	: వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,23,116
మెజార్టీ	: 52,699

109.ములుగు (ఎస్టీ)


అభ్యర్థి	: సీతక్క
సమీప అభ్యర్థి	: నాగజ్యోతి
పోలైన ఓట్లు	:
వచ్చిన ఓట్లు	: 1,02,267
మెజార్టీ	: 33,700

110. పినపాక (ఎస్టీ)


అభ్యర్థి	: వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి	: కాంతారావు
పోలైన ఓట్లు	: 158978
వచ్చిన ఓట్లు	: 90510
మెజార్టీ	: 34506

111. ఇల్లందు (ఎస్టీ)


అభ్యర్థి	: కోరం కనకయ్య
సమీప అభ్యర్థి	: బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు	: 1,74,904
వచ్చిన ఓట్లు	: 1,06,734
మెజార్టీ	: 55,718

112. ఖమ్మం


అభ్యర్థి	: టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి	: అజయ్‌కుమార్
పోలైన ఓట్లు	: 23,6224
వచ్చిన ఓట్లు	: 1,36,061
మెజార్టీ	: 49,381

113. పాలేరు


అభ్యర్థి	: పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి	: ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు	: 2,15,969
వచ్చిన ఓట్లు	: 12,7820
మెజార్టీ	: 56,650

114. మధిర (ఎస్సీ)


అభ్యర్థి	: భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి	: లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు	: 1,96,419
వచ్చిన ఓట్లు	: 1,08,970
మెజార్టీ	: 35,452

115. వైరా (ఎస్టీ)


అభ్యర్థి	: రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి	: మదన్‌లాల్
పోలైన ఓట్లు	: 1,69,457
వచ్చిన ఓట్లు	: 93,913
మెజార్టీ	: 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)


అభ్యర్థి	: మట్టా రాగమయి
సమీప అభ్యర్థి	: వెంకటవీరయ్య
పోలైన ఓట్లు	: 2,12,605
వచ్చిన ఓట్లు	: 1,09,449
మెజార్టీ	: 18,475

117. కొత్తగూడెం



అభ్యర్థి	: సాంబశివరావు
సమీప అభ్యర్థి	: జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు	: 18,6347
వచ్చిన ఓట్లు	: 79,155
మెజార్టీ	: 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)


అభ్యర్థి	: ఆదినారాయణ
సమీప అభ్యర్థి	: మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు	: 1,35,497
వచ్చిన ఓట్లు	: 74,420
మెజార్టీ	: 28,457

119. భద్రాచలం (ఎస్టీ)


అభ్యర్థి	: తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి	: వీరయ్య
పోలైన ఓట్లు	: 1,17,447
వచ్చిన ఓట్లు	: 52,912
మెజార్టీ	: 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి



(ఫైల్)

ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృథా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్‌పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్‌పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళ్లు, భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.